ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



12 ఖమ్మం

సోమవారం 28 ఆగస్టు 2017



వెలుగుమట్ల పార్కులో మ్యాపును పరిశీలిస్తున్న బృందం

స్వచ్ఛ పర్యావరణమే
భవిష్యత్ తరాలకు ఆస్తి

- అన్ని సమస్యలపై కేంద్రానికి నివేదిక ఇస్తాం
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి
- జిల్లాలో పర్యటించిన ఎంపీల బృందం
- వెలుగుమట్ల పార్కును పరిశీలించిన కమిటీ
- వనజీవి రామయ్య దంపతులకు అభినందన
- గ్రానైట్ అసోసియేషన్ దీక్షకు సంఘీభావం

స్వచ్ఛమైన పర్యావరణమే భవిష్యత్ తరాలకు మనం అందించే ఆస్తి అని రాజ్యసభ సభ్యురాలు, పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి పేర్కొన్నారు. గాలి, నీరు కలుషితమైతే మానవ మనుగడ సాధ్యం కాదన్నారు. ఇరు జిల్లాల్లో అడవులు, కాలుష్యం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై పరిశీలన నిర్వహించేందుకు ఎంపీల బృందం ఆదివారం పర్యటించింది. ఈ సందర్భంగా వారు ప్రజలనుంచి పలు వినతులు స్వీకరించారు. -ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం



కొత్తగూడెంలో జీకేసీ ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఎంపీల బృందం

సెంటర్‌స్ప్రెడ్‌లో

నీటి కాలుష్య నియంత్రణపై దృష్టి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో స్టాండింగ్ కమిటీ సభ్యుల పర్యటన



నగరంలో గ్రానైట్ యజమానుల ర్యాలీ

12

గ్రానైట్‌పై జీఎస్టీని
తగ్గించాలి

- ఖమ్మంలో గ్రానైట్ పరిశ్రమ యజమానులు, వర్కర్ల ర్యాలీ
- దీక్షకు పలువురి సంఘీభావం

సింగరేణి ఎన్నికలు
ప్రతిష్టాత్మకం

- గెలిచి తీరాలి : సీఎం కేసీఆర్, ఎంపీ కవిత
- కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలతో హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశం

3



ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్
ఇక పటిష్టం

- కేసుల విచారణ సివిల్ పరిధిలోకి...
- ఇటీవల విడుదలైన ఉత్తర్వులు

9

ఆంధ్రజ్యోతి కథనాలు అక్షరసత్యం



టాస్క్‌ఫోర్స్ దాడుల్లో శనివారం లభ్యమైన రాయితీ సిలిండర్లు

బ్లాకు బండ బహిర్గతం



'ఆంధ్రజ్యోతి' జిల్లా సంచికలో ప్రచురితమైన కథనాలు

- టాస్క్‌ఫోర్స్ తనిఖీలతో వెలుగులోకి
- వాణిజ్య అవసరాలకు రాయితీ సిలిండర్లు
- కోకొల్లలుగా రీఫిల్లింగ్ సెంటర్లు
- పక్కదారి పడుతున్న ప్రభుత్వ ఆశయం
- గతంలో కథనాలు ప్రచురించిన 'ఆంధ్రజ్యోతి'

పేదోడి ఇంట్లో వంట చేయాల్సి సబ్సిడీ సిలిండర్ పెద్దోడి కారుకి ఇం'ధన'మవుతోంది. పేద మహిళలు జీవితాలు పొగచూరకూడదన్న ప్రభుత్వం లక్ష్యం పక్కదారిడుతున్నా.. పట్టించుకోవాల్సిన అధికారగణం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో రూ.కోట్ల ప్రజాధనం అక్రమార్కుల జేబుల్లోకి వెళుతోంది. టాస్క్‌ఫోర్స్ తనిఖీలతో ఈ బాగోతం వెలుగులోకి వచ్చినా.. గతంలోనే ఈ దందాపై 'ఆంధ్రజ్యోతి' పలు కథనాలు ప్రచురించింది. అయినా అప్పుడు పౌరసరఫరాల అధికారులు పట్టించుకోలేదన్న విమర్శలు వినిపించాయి. వారి మౌనంపై పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో తాజా టాస్క్‌ఫోర్స్ దాడులతోనైనా అధికారులు మేల్కొని 'బ్లాక్' బాబుల పీఛమణచాలని ప్రజలు కోరుతున్నారు. -ఆంధ్రజ్యోతి, ఖమ్మం

9

ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రాథమిక నిబంధనలు

తల్లాడ: ఉపాధ్యాయల నియామకం, విధుల్లో చేరిన తర్వాత ప్రభుత్వం కొన్ని ప్రాథమిక నిబంధనలను నిర్ధేశించింది. ఆ రూల్స్‌ను ప్రతీ ఒక్క ఉద్యోగి తప్పనిసరిగా పాటించాల్సిందేనని ప్రభుత్వం పేర్కొంది. ఎఫ్ఆర్ 12(ఏ) శాశ్వత పోస్టులోకి ఇద్దరు అంతకంటే ఎక్కువమంది ఉద్యోగులను ఒకేసారి నియమించరాదు. ఎఫ్ఆర్12(బీ) ఒక ప్రభుత్వ ఉద్యోగిని ఒకేసారి రెండు లేక అంతకంటే ఎక్కువ పోస్టుల్లో నియమించరాదు. ఎఫ్ఆర్12(సీ) ఉద్యోగి సెలవులో ఉంటే ఆపోస్టులో మరొకరిని నియామకం చేయకూడదు. ఎఫ్ఆర్15(బీ) ఉద్యోగి ఒక్కరోజు కూడా మెడికల్ లీవ్ పెట్టుకోవచ్చు. ఎఫ్ఆర్18 గవర్నమెంట్ అపాయింట్‌చేస్తే తప్ప ఏ ఉద్యోగిక ఒకేసారి ఐదుసంవత్సరాల కంటే ఎక్కువ సెలవు మంజూరు చేయకూడదు.



పరమ పవిత్రం.. తులసీ పత్రం

ఖమ్మం సాంస్కృతికం: ఎవరింటిలో తులసీవనం ఉంటుందో ఆ ఇల్లు సర్వతీర్థస్వరూపమై వర్ధిల్లుతుంది. యమదూతలు అక్కడకు రాలేరు. సర్వపాప సంహారకమైన ఈ తులసీవనాన్ని ఎవరు ప్రతిష్టిస్తారో, వారికి యమధర్మరాజును దర్శించేపని ఉండదు. అంటే నరకానికి వెళ్లరని పుణ్యాత్ములై స్వర్గాన్నే పొందుతారనీ భావం. గంగాస్నానం, నర్మదా దర్శనం, తులసీ సేవనం, ఈ మూడూ సమాన ఫలదాయకాలేనని పెద్దలు చెబుతున్నారు. తులసినీ ప్రతిష్టించినా, తడిపినా, తాకినా, పెంచినా, మానసిక శారీరక పాపాలేగాక, మాటల వలన పాపాలూ కూడా మటుమాయమై పోతాయి. తులసి గుత్తులతో శివ, కేశవులను అర్చించువారు ఖచ్చితంగా మోక్షాన్ని పొందుతారనడంలో ఎటువంటి సందేహం లేదు. పుష్కరాది తీర్థాలు నదులు, విష్ణాది దేవతలు తులసి దళాలతో నివసిస్తుంటారు. ఎన్ని పాపాలు చేసిన వాడైనా సరే శరీరానికి తులసి మట్టిని పూసుకుని మరణిస్తాడో .. వారిని చూసేందుకు కూడా యముడు భయపడతాడని పురాణాలు చెబుతున్నాయి.



జాతిపిత మహాత్ముడంటే

నాకెంతో ఇష్టం

పుసులూరి సతీష్, వ్యవసాయాధికారి, ఖమ్మం



ఇంటర్వ్యూ Interview

- ఖమ్మం వ్యవసాయం

చుక్క రక్తం చిందకుండా రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యపు పునాదులు కదల్చిన యోధుడు మహాత్మాగాంధీ అంటే నాకెంతో ఇష్టం. పల్లె, పట్టణం తేడాలేకుండా ప్రజలందరికీ అన్నం పెడుతున్న రైతన్న అంటే ఎంతో గౌరవం అంటున్నారు వ్యవసాయాధికారి పుసులూరి సతీష్. 'ఆంధ్ర జ్యోతి' ఆత్మీయ పలుకరింపుతో ఆయన మాట్లాడారు. ఆ ముచ్చట మీకోసం..

పొలం గట్లపై నడవడం గొప్ప అనుభూతి

వ్యవసాయమంటే నాకెంతో ఇష్టం. మాది వ్యవసాయ కుటుంబం కావడంతో సాగు పనుల్లో అనుభవం ఉంది. కలుపు తీసేటప్పుడు, నాటేసే సమయంలో రైతులు , కూలీలు అలసట మరవడం కోసం పాడే పాటలు ఎంతో బాగుంటాయి.

పీజీలో హిందీ నేర్చుకున్నా..

ఖమ్మం నగరంలోనే ఇంటర్ వరకు చదివా. డిగ్రీ, పీజీ ఉత్తర ప్రదేశ్‌లో పూర్తిచేశా. చౌదరి చరణ్‌సింగ్ వర్సిటీలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ రోజులు మరువలేనివి. యూపీలో తప్పని పరిస్థితుల్లో హిందీ నేర్చుకున్నా. అక్కడి మిత్రులు ఇప్పటికీ టచ్‌లో ఉన్నారు.

ఏనుగెక్కినంత సంబరం

ఏఈవోగా మొదటి పోస్టింగ్ జీళ్లచెర్వులో వచ్చింది. తర్వాత బోనకల్ వెళ్లా. ప్రస్తుతం ఖమ్మం జిల్లాకేంద్రంలో పనిచేస్తున్నా. పోస్టింగ్ మొదటి రోజు హాజరుపట్టీలో సంతకం పెడుతున్నప్పుడు ఏనుగు ఎక్కినంత సంబరపడ్డా.

అమ్మా, నాన్న నాకు స్నేహితులు

నాన్నగారు వెంకటేశ్వర్లు, అమ్మ సులోచన ఎంతో ప్రోత్సహించారు. వారు నాతో స్నేహితుల మాధిరిగా ఉండేవారు. అన్ని విషయాలు పంచుకునేవాడిని. ప్రతీ సమస్యను వారి సలహాలతోనే అధిగమించా.

జీవిత భాగస్వామి సహకారం

జీవన యానంలో తోడున్న నా సతీమణి శ్రీతులతి నా మొదటి శ్రేయోభిలాషి. ప్రతీ సందర్భంలో నేను ప్రత్యేకంగా కనిపించాలని కోరుకునే మంచి నేస్తం. సెలవు రోజుల్లో కుమారు చాణక్యతో గడపడం నాకెంతో ఇష్టం.

సమయం చాలా విలువైంది

యువత సమయం విలువను గుర్తించాలి. వృథా చేయకుండా ప్రణాళికతో లక్ష్యాన్ని చేరుకోవాలి.



రుచి ఎక్కువ.. కారం తక్కువ

పాలీహౌస్‌లో క్యాప్సికం సాగు ● ఏడాది పొడవునా దిగుబడి

వంటకమేదయినా పచ్చిమిర్చి వేస్తే ఆ రుచే వేరు. అదే పచ్చిమిర్చిని నేరుగా కూరగా వండితే.. ఆహా అనాల్సిందే.. అందుకు అనువైన క్యాప్సికం రకాలు ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సాగవుతున్నాయి. కాలం ఏదయినా ఏడాది పొడవునా కాపు వచ్చేలా పలు రకాల క్యాప్సికం ను పాలీ హౌస్‌లలో పండిస్తున్నారు. సాధారణ వాతావరణ పరిస్థితులకు భిన్నంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం వల్ల అధిక దిగుబబడులు వస్తున్నాయని రైతులు అంటున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలతో సాంకేతిక విధానాలను అవలంబిస్తూ లాభాల బాటలో పయనిస్తున్నారు పలువురు ఔత్సాహిక అన్నదాతలు..

- అశ్వారావు పేట



క్యాప్సికం దీని శాస్త్రీయ నామం' క్యాప్సికమ్ యనమ్'. ఇది పొలనేసి కుటుంబానికి చెందినది. దీని పుట్టుక ఈశాన్యదక్షిణ అమెరికా. కారం తక్కువగా కూరగాయ పంటగా వాడుకలో ఉన్న మిర్చినే క్యాప్సికమ్. దీనినే సిమ్లామిర్చి, చెల్‌పెప్పర్, కూర మిరప , బెంగుళూరు మిర్చి అని కూడా పిలుస్తారు. ఇదే జాతికి చెందిన మిగతా వాటిని సుగంధ ద్రవ్యాలలో వాడుకోగా, దీనిని మాత్రం కూరగాయ పంటగా సాగుచేస్తారు. ఇందులో అధికంగా విటమిన్ ఏ, సీ ఉంటాయి. ఇవి ఆకుపచ్చ, ఎరుపు, నారింజ, పసుపు రంగుల్లో లభిస్తాయి.

పాలీహౌజ్‌లో ఏడాదంతా సాగు..

ఈ పంటను మన రాష్ట్రంలో రబీ సీజన్‌లో మెదక్, రంగారెడ్డి, హైదరాబాదు చుట్టుపక్కల ప్రాంతంలో పండిస్తున్నారు. కాని పాలిహౌస్, షేడ్‌నెట్‌లను ఉపయోగించి సంవత్సరమంత దీనిని సాగు చేయొచ్చు. పాలీహౌస్‌లో సాగు చేయడంవల్ల నాణ్యతగల కాయ మరియు ఉత్పత్తిని అధికంగా పొందవచ్చు. శీతాకాలం రాత్రి వేళల్లో 18-20 సెంటీగ్రేడ్, పగటిపూట ఉష్ణోగ్రత 21-28 సెం.గ్రేడ్ తేమశాతం 60-65శాతం ఉంటే ఈ పంటకు బాగా అనుకూలంగా ఉంటుంది.

నేలలు, మొక్క ఎంపిక

నీటి వసతిగల సారవంతమైన, మురుగునీటి సౌకర్యంగల అన్ని నేలలు ఈ పంటలకు అనుకూలం. చౌడు నేలలు పనికిరావు. ఎంచుకునే మొక్క చాలా ఆరోగ్యంవంతంగా ఎటువంటి చీడపీటల సమస్యలు లేకుండా ఎంచుకోవాలి. మొక్క వయస్సు 35-40 రోజులు ఉండాలి. మొక్క ఎత్తు 16-20 సెం.మీల పొడవులో ఉండాలి. మొక్క వేరు వ్యవస్థ చాలా దృఢంగా ఉండాలి. మొక్క నాటేసమయానికి మొక్కకు కనీసం 4-6 ఆకులు ఉండేలా చూసుకోవాలి.



క్యాప్సికమ్ రకాలు

కాలిపోర్నియ వండర్: కాయలు ఆకుపచ్చరంగులో ఉంటాయి. పంటకాలం 140-150 రోజులు. దిగుబడి ఎకరాకు 6-7 టన్నులు

అర్కబసంత్: కాయలు లేత పసుపురంగులో ఉంటాయి. పంటకాలం 125-140 రోజులు. ఎకరాకు 6-8 టన్నుల దిగుబడినిస్తుంది. ఇది ఖరీఫ్, రబీకి అనుకూలమైంది.

అర్కగౌరవ్: ఇది బెంగుళూరుకు చెందిన రకం. లేతకాయలు. ముగురాకు పచ్చగా ఉండి, పూర్తిగా పెరిగిన దశలో నారింజరంగుకు మారుతాయి. కాయలు చాలా పెద్దవిగా ఉంటాయి. పంటకాలం 125-150 రోజులు. ఎకరాకు 6-8 టన్నుల దిగుబడి వుంటుంది. ఇది ఖరీఫ్, రబీకి అనుకూలమైంది.

అర్కమోహిని: ఇదికూడ బెంగుళూరుకి చెందిన రకం. కాయలు ముదురాకు పచ్చరంగులో ఉంటాయి. కాయలు పండినప్పుడు ఎర్ర రంగుకు మారతాయి. కాయలు చాలా పెద్దవిగా ఉంటాయి. కాయబరువు 15-200 గ్రాములు. 120 రోజులు పంటకాలం. ఎకరాకు 6-8 టన్నులు దిగుబడి. ఇది ఖరీఫ్, రబీకి అనుకూలమైంది.

గ్రీన్‌గోల్స్ (హైబ్రీడ్): కాయలు ఆకుపచ్చరంగులో ఉంటాయి. ఖరీప్, రబీలకు అనువైనమి. వైరస్ తెగుళ్లను తట్టుకుంటుంది. దిగుబడి ఎకరాకు 8-10 టన్నులు. అత్యధిక దిగుబడులు 12-15 టన్నుల వరకు వస్తుంది.

భారత్ (హైబ్రీడ్): కాయలు ముదురాకు పచ్చగా ఉంటాయి. ఎకరాకు దిగుబడి 14-16 టన్నులు. ఇవి కాక మార్కెట్లో రకరకాల రంగులలో ఉన్న క్యాప్సికంను సాగు చేయవచ్చు.

మార్కెట్లో అందుబాటులో ఉన్న రకాలు

ఇందిర: ఇది ఆకుపచ్చరకం కాయ కొంచెము పొడవుగా ఉండి, 180 గ్రాముల బరువు ఉంటుంది. పంటకాలము 150 రోజులు.

పౌరబెల్లి: ఇది పసుపుపచ్చ రంగు రకము. కాయ సైజు పెద్దదిగా ఉండి, పొడవు, వెడల్పు సమానంగా ఉంటుంది.

బొంబె: ఇది ఎరుపు రంగు రకము. కాయ ఆకారము ఇందిర మాదిరగా ఉండి, చిన్నదిగా ఉంటుంది. దిగుబడి ఇందిర కన్న తక్కువ.



విత్తనమోతాదు, నారుమడి తయారీ

50 గ్రా. విత్తనాలు ఒక పాలిహౌస్ యూనిట్‌కు సరిపోతాయి. విత్తనాలు మార్కెట్లో 10 గ్రా. ప్యాకింగ్‌లో లభిస్తాయి. ఒక పాలిహౌస్(560 చ.మీ) విస్తీర్ణంకు సరిపడా నారు పెంచుటకు మీ. వెడల్పు, ఐదు మీ. పొడవుగల మూడు బెడ్స్ సరిపోతాయి. 45 రోజుల వయస్సున్న నారును సాధారణ పరిస్థితుల్లో అయితే సెప్టెంబర్ మాసంలో నాటుకోవాలి. నారుమడిని ఎత్తుగా చేసి 10 కిలోల పశువుల ఎరువు నాలుగు కిలోల వేపపిండి పోసి బాగా కలియబెట్టాలి. చ.మీ.కు 20 గ్రా. కార్బ్‌ఫ్యూరాన్ గుళికలు వేస్తే రసం పీల్చు పురుగులు ఆశించవు. నాటిన 12 మరియు 20 రోజులకు ఒకసారి కాఫర్ సంబంధిత శిలీంద్ర నాశమలతో నేల తడిచేలా పిచికారి చేసిన నారుమళ్ల తెగుళ్లను నివారించుకోవచ్చు.

చర్లలో మావోయిస్టుల పోస్టర్లు

● స్థానికులకు హెచ్చరికలు.. మన్యంలో కలకలం

చర్ల: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని స్థానిక ఎంఈవో కార్యాలయం ఎదు రుగా ఆదివారం ఉదయం మావోయిస్టు వాల్ పోస ్టర్లు వెలిశాయి. చర్ల, శబరీ ఏరియా కమిటీ పేరుతో ఉన్న ఆ పోస్టర్లలో చర్లలోని పలువురికి హెచ్చరి కలు జారీ చేశారు. హరిత హారాన్ని వ్యతి రేకించి పోడుభూముల్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు. అమాయక ఆదివాసీలపై జరుపుతున్న అక్రమ అరెస్టులను ఖండించాలని కోరారు. భూస్వాములు హస్తగతం చేసుకున్న వీరాపురం, మొగళ్ళపల్లి, కొత్తూరు, గొంపల్లి, లింగాపురం, కొత్తపల్లి కొరెగడ్డ భూములను ప్రజలకు అప్పగించాలని అన్నారు. యదారి భూపతి కుటుంబీకులు దళిత, గిరిజన మహిళల పట్లకొనసాగిస్తున్న అరాచకాలు మాను కోవాలని, అంగబలం, అర్థబలం ఉందన్న అహంకా రంతో భూపతి కుటుంబీకులు ప్రజల పట్ల అహం కార పూరిత చర్యలకు పాల్పడుతున్నారు ఈ వైఖరి మానుకోవాలని హెచ్చరించారు. జవ్వాది రవి కి కూడా ఇది వర్తిస్తుందని తెలిపారు. కొరెగడ్డ భూ ముల విషయంలో సీపీఐ అడ్డగర్ల తాతాజీ, కల్లూరి వెంకటేశ్వర్లు కొత్తపల్లి గ్రామస్థులను బెదిరించి, భ యపెట్టి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశార ని వాటిని వెంటనే గ్రామస్థులకు పంచాలని ఇది తాతాజీకి చివరి హెచ్చరికని పేర్కొన్నారు. వడ్డీ వ్యా పారస్తులు అధిక వడ్డీలు మానుకోవాలని,పోలీస్ స్టే షన్ల నిర్మాణాలను నిలిపివేయాలని, ఈ పనిని టీఆర్ఎస్ బాధ్యతగా తీసుకోవాలని లేదంటే పార్టీ తగు చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.



చర్లలో కనిపించిన మావోయిస్టుల వాల్ పోస్టర్లు

వణుకుతున్న అన్నపురెడ్డిపల్లి

● ఎనిమిదేళ్ల బాలుడికి డెంగ్యూ లక్షణాలు

● వైద్యశిబిరం ఏర్పాటు చేయాలని గ్రామస్థుల డిమాండ్

అన్నపురెడ్డిపల్లి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లిలో జ్వరాల బారినపడి గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రా మానికి చెందిన ఎనిమిదేళ్ల ఇజ్జగిరి శశిధర్‌కు డెంగ్యూ లక్షణాలు వున్నాయని ప్రైవేటు వైద్యులు చెప్పడంతో ఆ కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. శశిధర్‌కు వారం రోజుల నుంచి జ్వరం కీళ్ళ నొప్పులు, నీరసం లాంటి లక్షణాలు వున్నాయి. స్థానిక ప్రైవేటు వైద్యుని వద్ద చికిత్స పొందినా జ్వరం తగ్గకపో వడంతో ఖమ్మం తరలించారు. ఖమ్మంలోని చేసిన వైద్యపరీక్షల్లో డెంగ్యూ లక్షణాలు వున్నట్టు తెలిపారని శశిధర్ తండ్రి సత్యనా రాయణ తెలిపారు. గ్రామంలో ఇంటికొకరు జ్వరాల బారిన పడి మంచం పట్టారు. యర్ర గుంట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు స్థాని కంగా వుండకపోవడంతో జ్వర పీడితులు ప్రై వేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు. గతంలో గ్రామంలో 300మందికి పైగా జ్వరాల బారినపడి ముగ్గురు మృతి చెందిన సంఘట నలు వున్నాయి. ఆ సమయంలో కలెక్టర్ అప్పటి మంత్రులు గ్రామాన్ని సందర్శించి వారం రోజుల పాటు వైద్యశిబిరాలు నిర్వ హించి మెరుగైన చికిత్సలు అందించిన విషయం తెలిసిందే. తిరిగి అటువంటి సంఘ టనలు పునరావృతం కాకుండా గ్రామంలో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి జ్వరాలను అరిక ట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విష యంపై యర్రగుంట ప్రభుత్వ ఆసుపత్రి హెల్త్ సూపర్ వైజర్ రామారావుని వివరణ కోరగా బాలుడికి డెంగ్యూలక్షణాలు వున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ఎలిసా పరీక్షలు నిర్వహిస్తేనే డెంగ్యూ వ్యాధిగా నిర్ధా రించవచ్చన్నారు. జ్వర లక్షణాలు వున్న బాధి తులు ఖమ్మంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలిసా పరీక్షలు చేయించుకునే అవకాశం వుందన్నారు. జ్వరాలపై గ్రామంలో వైద్యశి బిరం ఏర్పాటు చేస్తామని అన్నారు.


డెంగ్యూలక్షణాలున్న బాలుడు

సింగరేణి ఎన్నికలు ప్రతిష్ఠాత్మకం

గెలిచి తీరాలి: సీఎం కేసీఆర్, ఎంపీ కవిత

కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం

ఇల్లెందు: ఆరు జిల్లాల పరిధిలో విస్తరించిన సింగరేణి కాలరీస్ కార్మిక సంఘాల ఎన్నికల్లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్)ను గెలిపించాలని సీఎం కేసీఆర్, నిజామాబాద్ ఎంపీ, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలను కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో సింగరేణి ఎన్నికలపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సింగరేణి ప్రాంతాల్లో యూనియన్ పరిస్థితిని, నాయకుల పని తీరును కార్మికవర్గం ఆకాంక్షలను సమావేశంలో ఎంపీ కవిత అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు సమావేశంలో సింగ రేణి ఎన్నికల్లో టీబీజీకేఎస్‌ను గెలిపించే బాధ్యత ప్రజాప్రతిని ధులదేనని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కోల్‌బెల్ట్ ప్ర జాప్రతినిధులు ఎన్నికల్లో విజయం సాధించేందుకు, ప్రచార కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు ప్రత్యేకంగా సమ న్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలి సింది. శనివారం తెలంగాణభవన్‌లో జరిగిన టీఆర్ఎస్ లెజిస్లే చర్ పార్టీ సమావేశంలో సైతం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, సింగరేణి ఎన్నికలను ప్రత్యేకంగా ప్రస్తావిం చారు. సింగరేణిలో టీబీజీకేఎస్‌ను గెలిపించేందుకు ఎమ్మెల్యేలు కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశాల్లో ఎంపీలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతారాంనాయక్, బాల్కాసుమన్, ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, దుర్గం చిన్నయ్య, నల్లాల ఓదెలు, నడిపెల్లి దివాకర్‌రావు, సోమారపు సత్యనారాయణ, జలగం వెంకట్‌రావు, పాయం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు, వ్యభిచారుల అరెస్ట్

టాస్క్‌ఫోర్స్ దాడుల్లో పట్టుబడిన పలువురు

ఖమ్మం క్రైం: టాస్క్‌ఫోర్స్ అధికారులు ఆదివారం జరిపిన దాడుల్లో పలువురు పేకాట రాయుళ్ల వ్యభిచారులు పట్టుబడా రు. ఖమ్మం నగరంలోని సంభాని నగర్‌లో ఒక వ్యభిచార గృ హంపై దాడి చేసి ఒక విటుడితోపాటు ఒక మహిళను, వ్యభి చార గృహ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నారు.. కాగా మరో దాడిలో వీడీవోస్ కాలనీలో పేకాట ఆడుతున్న అయిదు గురిని అదుపులోకి తీసుకున్నారు.. వీరినుండి అయిదు సెల్‌ఫో న్లతోపాటు రూ.5500 నగదును స్వాధీనం చేసుకున్నారు. వ్యభి చార నిందితులను వన్‌టౌన్‌కు, పేకాట నిందితులను టూటౌ న్‌కు అప్పగించారు. త్రీటౌన్‌లో మరో ఘటన లో పోలీసులు ఐదుగురు వ్యభిచారులు ముగ్గురు విటులను అరెస్ట్ చేశారు. గాంధీచౌక్‌లో గణేష్ హోటల్‌లో పేకాడుతున్న ఎని మిది మందిని అరెస్టుచేసి రూ.22వేలు స్వాధీనం చేసుకున్నారు.

వ్యభిచార గృహాలపై పోలీసులు దాడులు

ఖమ్మంరూరల్: ఖమ్మం జిల్లా రూరల్ మండలంలోని వెం కటగిరి పంచాయతీ పరిధిలోని కోటనారాయణపురం గ్రామం లోని వ్యభిచారగృహాలపై ఆదివారం టాస్క్‌ఫోర్సు పోలీసులు దాడులు చేశారు. పోలీసులు వస్తున్నారన్న విషయం తెలుసు కున్న విటులు పరారయ్యారు. వ్యభిచార గృహ నిర్వాహకులు తాటిపల్లి శ్రీనివాస్, అరుణలను పోలీసులు అరెస్టు చేశారు.

నిధుల కోసం పోరాటానికి సిద్ధం కావాలి

● సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింపుల

ఖమ్మం కలెక్టరేట్: ప్రజ లచేత ఎన్నికై ఐదేళ్లపాటు గ్రామీణ ప్రాంతాల్లో సే వలందించే సర్పంచ్‌లు కేవ లం ఉత్సవ విగ్రహాల్లా మారా రని విధులు- నిధుల కోసం ప్రభుత్వంపై పోరాటం కోసం సిద్ధం కావాలని రాష్ట్ర పం చాయతీరాజ్ ఛాంబర్ అధ్య క్షుడు సత్యనారాయణ రెడ్డి కో రారు. ఆదివారం ఖమ్మంలో కె మిస్ట్ భవనంలో సర్పంచుల సన్నాహక సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు బెల్లంశ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ మండ లాలు, గ్రామాల నుంచి సర్పంచులు హాజర య్యారు. సమా వేశంలో సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సర్పంచుల ఆత్మగౌరవ వాన్ని దెబ్బతీసే విధంగా జాయింట్ చెక్‌ప వర్‌ను ప్రవేశపెట్టా య న్నారు. అసలే నిధులు లేక నీరసపడిపోతున్న పంచాయతీ పాలన చెక్‌పవర్‌ను రద్దుచే య డం ద్వారా మరింత కుంగదీసినట్లైందన్నా రు. సమావేశంలో తెలంగాణ సర్పంచుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మెటంపల్లి పురుషోత్తంరెడ్డి, ఉపాధ్యక్షులు పూస్కూరు అశోక్‌రావు, సర్పం చుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాదేప ల్లి సిద్ధార్థతో పాటు జిల్లా నాయకులు బెల్లం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

ఆంధ్రజ్యోతి

5

సత్తుపల్లి

సోమవారం 28 ఆగస్టు 2017

సత్తుపల్లి • కల్లూరు • తల్లాడ • పెనుబల్లి • వేంసూరు

రేపటినుంచి మండలస్థాయి పాఠశాలల క్రీడలు

తల్లాడ: తల్లాడ మండలస్థాయి పాఠశాలల క్రీడలు మంగళ, బుధవారాల్లో తల్లాడలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమవుతాయని మండల క్రీడల కన్వీనర్ సలాది రామారావు తెలిపారు. ఆదివారం జరిగిన సమావేశంలో 29వతేదీన బాలికలకు, 30వతేదీన బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు జూనియర్, సీనియర్ విభాగాల్లో జరుగుతాయని వివరించారు. మండలంలోని ప్రభుత్వ ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని క్రీడలను జయప్రదం చేయాలని ఈసందర్భంగా కోరారు.

ఉత్సాహంగా గణేష్ నవరాత్రులు

వినాయకుడికి ప్రత్యేక పూజలు
మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు



వన గణపతి అలంకరణలో వినాయకుడు, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, మసీదు రోడ్డులోని గణేష్ మండపంలో మ్యూజికల్ నైట్

సత్తుపల్లి రూరల్: సత్తుపల్లి పట్టణంతో పాటు మండలంలో జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయా గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు సేవా, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

● సత్తుపల్లి పట్టణంలోని మసీదు రోడ్డులో శ్రీగణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు గణేష్ క్షేత్రం కమిటీ నిర్వాహకులు శనివారం గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మ్యూజికల్ నైట్‌ను నిర్వహించారు.

● కోదండరామాలయ ఆవరణలో వాసవీక్లబ్ సత్తుపల్లి గ్రేటర్, సత్తుపల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం లంబోదరుడు వన గణపతి అలంకరణలో దర్శనమిచ్చాడు. గణపతి చుట్టూ వివిధ రకాల మొక్కలను ఉంచి ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలనే సందేశాన్ని భక్తులకు అందించారు. రాత్రి చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఆదివారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పలురకాల రోగాలకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

● స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అన్నదానం నిర్వహించారు.

● పట్టణ శివారులోని సరస్వతి ఆలయం ఎదుట సత్తుపల్లి గణేష్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపం ఆవరణలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ అందరినీ ఆకట్టుకుంటుంది. మండప ఆవరణలో సాయంత్రం జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారుల నృత్య ప్రదర్శనలు అందరినీ అబ్బురపరుస్తున్నాయి.

మండలంలో తుమ్మల యుగంధర్ పర్యటన



చెరువును పరిశీలిస్తున్న యుగంధర్

వేంసూరు: రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, టీఆర్ఎస్ పార్టీ నాయకుడు తుమ్మల యుగంధర్ ఆదివారం వేంసూరు మండలంలో పర్యటించారు. వేంసూరు, లింగపాలెం గ్రామాల్లోని బేతుపల్లి ప్రత్యామ్నాయ కాలువ ద్వారా నీరు అందే చెరువులు, కాలువలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వేంసూరు మండల టీఆర్ఎస్ పార్టీ నాయకులు వెల్ది జగన్మోహన్‌రావు, రాచూరి గంగరాజు, మామిళ్లపల్లి వెంకటేశ్వరరావు, ఎర్రా రమేష్ పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

సత్తుపల్లి రూరల్: గణేష్ నిమజ్జనం కోసం బేతుపల్లి పెద్దచెరువు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను సత్తుపల్లి పట్టణ సీఐ ఎం.వెంకటనర్సయ్య, సింగరేణి ప్రాజెక్ట్ ఇంజనీర్ దామోదర్, పట్టణ ఎస్ఐ వసంత్ కుమార్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటనర్సయ్య మాట్లాడుతూ గణేష్ నిమజ్జన కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి పట్టణంతోపాటు పరిసర ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన గణనాథులను నిమజ్జనం చేసేందుకు బేతుపల్లి చెరువుకు తీసుకొస్తారన్నారు. ఈనేపథ్యంలో చెరువు కట్టపై భారీ క్రేన్‌లు, విద్యుద్దీపాలను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. నిమజ్జనం సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లను చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

నేత్రాలు దానం



రాములు (ఫైల్ ఫొటో)

పెనుబల్లి: పెనుబల్లి గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు వేముల రాములు శనివారం రాత్రి మృతిచెందగా ఆయన నేత్రాలను అభయ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేకరించి ఖమ్మం నేత్రనిధికి పంపారు. ఈకార్యక్రమంలో అభయ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అన్నపురెడ్డి సుంకయ్య, కార్యదర్శి చలవమాల నరసింహారావు, సభ్యులు వేముల నరసింహరావు, బైరెడ్డి రాఘవరెడ్డి, నాగేశ్వరరావు, రామారావు, రాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సినిమాలు

సత్తుపల్లి

● శ్రీనివాస	జయ జానకీ నాయక
● శ్రీబాలాజీ	అర్జున్‌రెడ్డి
● సాయి బాలాజీ	నేనే రాజు.. నేనే మంత్రి
శ్రీకృష్ణ	వివేకం

కాంట్రాక్ట్ కార్మికులకు సీఎం ఇచ్చిన హామీ నెరవేర్చాలి

ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సమావేశంలో డిమాండ్

కల్లూరు: రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న వేలాదిమంది కాంట్రాక్టు కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తిస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ.వెంకన్న, జి.రామయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లూరులో ఆదివారం ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీంకోర్టు తీర్పును ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 12వ తేదీన ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. సత్తుపల్లి పట్టణంలో కొత్తగా ప్రారంభమైన ఓబీలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, మునిసిపల్ కార్మికులకు జీతాలు పెంచాలని 29, 30 వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే టోకెన్ సమ్మెలో కార్మికులు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదండి బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాసరావు, ఎ.రామారావు, జిల్లా నాయకులు ఎం.సీతారాములు, కె.పుల్లారావు, రాందాస్, విప్లవ కుమార్, గురవయ్య, పుల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన సిద్దారం సర్పంచ్



మంత్రిని కలిసిన సర్పంచ్

సత్తుపల్లి రూరల్: ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సత్తుపల్లి మండలం సిద్దారం గ్రామానికి చెందిన సర్పంచి మోరంపూడి ప్రమీలారాణి ప్రసాద్ ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. సిద్దారం గ్రామపంచాయతీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

తల్లాడ: తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించి పూజా కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి పాల్గొన్నారు. అనంతరం నిమజ్జనోత్సవానికి బయల్దేరిన విగ్రహాలను ట్రాక్టర్‌పై ప్రత్యేకంగా అలంకరించి గ్రామపురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు.

ప్రతి వాహనదారుడూ లైసెన్స్ కలిగివుండాలి

తల్లాడ ఎస్ఐ మేడా ప్రసాద్

తల్లాడ: ప్రతి వాహనదారుడూ లైసెన్స్ కలిగి ఉండాలని తల్లాడ ఎస్ఐ మేడా ప్రసాద్ అన్నారు. ఆదివారం తల్లాడ మండలం వెంకటగిరి క్రాస్‌రోడ్డువద్దగల రాయల భూషయ్య గార్డెన్స్‌లో మెకానిక్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ సమావేశంలో మెకానిక్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు కొండలరావు, విజయరాజు, మురళి, వెంకట్రావ్, శ్రీను, బాబు, సత్యనారాయణ, హుస్సేన్, భద్రం, సైదులు, వెంకన్న, మౌలాన, ఉపేందర్ ప్రసంగించారు. అనంతరం మెకానిక్ వర్కర్స్ సహకార సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సంపటం వెంకటప్రసాద్, ఉపాధ్యక్షుడిగా గురవయ్య, కోశాధికారిగా తిరుమలాచారి, సహాయ కార్యదర్శిగా నాగేశ్వరరావు, మస్తాన్ సాహెబ్, హన్మంతరావు ఎన్నికయ్యారు.

ఓపెన్ యూనివర్సిటీ గడువు పెంపు

సత్తుపల్లి: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సులు చేసేందుకు గడువును సెప్టెంబర్ ఏడు వరకు పొడిగించినట్టు నవభారత్ డిగ్రీ, కళాశాలలోని యూనివర్సిటీ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ ఎల్.శ్రీనివాసరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

వ్యవసాయ విద్యుత్‌లైన్ ప్రారంభం

తల్లాడ: తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో రూ.38లక్షల వ్యయంతో నిర్మించిన వ్యవసాయ విద్యుత్ లైన్‌ను ఆదివారం ఎన్‌పీడీసీఎల్ ఏఈ తిరుపయ్య ప్రారంభించారు. సుమారు రెండుకిలోమీటర్ల మేరకు విద్యుత్‌లైన్‌ను నిర్మించి ట్రాన్స్‌ఫార్మర్లు నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి సీతరాములు, టీఆర్ఎస్ గ్రామఅధ్యక్షుడు వెర్రి నర్సింహారావు, వార్డు సభ్యుడు బెల్లంకొండ శ్రీనివాసరావు, రైతు ప్రతినిధులు చెరుకూరి శ్రీనివాసరావు, నర్సింహారావు, కటికి కృష్ణయ్య పాల్గొన్నారు.

మదర్ థెరిస్సా జయంతి

కల్లూరు: కల్లూరు మండలంలోని చంద్రుపట్ల గ్రామంలో మదర్ ప్రేయర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా 107వ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మదర్ ప్రేయర్ ఫౌండేషన్ నిర్వాహకులు వీఎల్ బాబూరావు కేక్ కట్ చేశారు. మదర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. వృద్ధులు, పిల్లలు, వితంతువులకు దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గిఫ్ట్ చిల్డ్రన్ హోమ్ నిర్వాహకులు మేరీరాణి, కె.విజయదాసు, బి.సుందర్‌రావు, వసంతరావు, ఆదాము పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

వేంసూరు: మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన వై.దుర్గాభవాని, మర్లపాడు గ్రామానికి చెందిన సత్యనారాయణరెడ్డికి ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనవెంట మండల టీడీపీ నాయకులు మిరియాల ప్రసాద్, రాయల సత్యనారాయణ, నాయుడు వెంకటేశ్వరరావు, రామ్మోహన్ రెడ్డి, మురళీరెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

విద్రోహ దినంగా పాటించాలి

సత్తుపల్లి: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, సెప్టెంబర్ ఒకటిని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని, అన్ని సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆదివారం కోరారు.

యువజనుల సంక్షేమాన్ని విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

కల్లూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువజనుల సంక్షేమాన్ని విస్మరించాయని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నంబూరి రామలింగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు పన్నీరు కృష్ణార్జునరావు విమర్శించారు. కల్లూరులో ఆదివారం డీవైఎఫ్ఐ మండల మహాసభ జరిగింది. ఈసందర్భంగా ఏర్పాటైన సమావేశంలో వారు ప్రసంగిస్తూ దేశానికి దిశానిర్దేశం చేసేది యువజనులేనని వారు పేర్కొన్నారు. దేశంలో విద్యావంతులైన యువతకు ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారి పట్టే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. డీవైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

కల్లూరు మండల డీవైఎఫ్ఐ అధ్యక్షుడిగా మిద్దె శ్రీను, కార్యదర్శిగా బానోతు వెంకటేష్, ఉపాధ్యక్షుడుగా మేకల గణేష్, సహాయ కార్యదర్శిగా ఎం.వెంకటకృష్ణ, సభ్యులుగా కుక్కా వెంకటరావు, ఇనపనూరి సుమన్, గోపాలకృష్ణ, లాలు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దంతాల శ్రీనివాసరావు, బీసీ సబ్‌ప్లాన్ నాయకులు బట్టి నరసింహారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు కోటా ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



అధ్యక్ష, కార్యదర్శులు శ్రీను, వెంకటేష్

భిన్నసంస్కృతుల సమ్మేళనం భారతీయ సంస్కృతి

ముదిగొండ: భారతదేశం భిన్నసంస్కృతుల సమ్మేళనమని ప్రముఖ అధ్యాపకుడు షేక్ రఫీ అన్నారు. ఆదివారం పమ్మి గ్రామంలో ఉచిత కోచింగ్ సెంటర్లో కన్వీనర్ సీఎల్.కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశం లౌకికరాజ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీసీ.వీరస్వామి, సీపీఎం గ్రామకార్యదర్శి బాబు, రఘుపతి, బుగ్గవీటి నర్సయ్య, పుల్లయ్య పాల్గొన్నారు.

బీజేపీ మండల ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శిగా సైదా



సైదా

బోనకల్: బీజేపీ మండల ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శిగా బోనకల్‌కు చెందిన భూక్యా సైదా ఎన్నికయ్యారు. ఈమేరకు నియామక పత్రాన్ని ఆదివారం ఎస్టీసెల్ అధ్యక్షుడు నాగేశ్వరావు అందజేశారు. తనకు పదవి లభించినందుకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి గుగులోతు నాగేశ్వరరావు, జరపల బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎర్రుపాలెం: రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు 18 ఏళ్లునిండిన మహిళలందరికీ చీరలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమని టీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ చిత్రపటానికి ఆదివారం క్షీరాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో మండలనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటినుంచి మండలస్థాయి పాఠశాలల క్రీడలు

ఎర్రుపాలెం: మండలపరిధిలోని వెంకటాపురం గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమ, మంగళవారం రెండు రోజులపాటు మండలస్థాయి పాఠశాలల క్రీడలు జరుగుతాయని హెచ్ఎం వినయ్ కుమార్ ఆదివారం తెలిపారు. ఈ క్రీడలలో అన్ని పాఠశాలల క్రీడాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఒకవైపు పూజలు.. మరోవైపు ఊరేగింపులు

కోలాహలంగా వినాయక మండపాలు





ముష్టికుంట్లలో వినాయకుడికి పూజలు చేస్తున్న దంపతులు, జిలుగుమాడులో వినాయకుడికి పూజలు చేస్తున్న యువకులు

మధిర టౌన్: మధిర పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక మండపాల వద్ద ఆదివారం కోలాహలం నెలకొంది. పలు మండపాలవద్ద విఘ్నేశ్వరుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిధానపురం గ్రామంలోని విఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు కృష్ణ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యుడు వీరారెడ్డి, కృష్ణారెడ్డి, బాదా రాంరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, బస్విరెడ్డి పాల్గొన్నారు. మధిరలోని సుందరయ్యనగర్‌లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని కోలాహలం మధ్య నిమజ్జనానికి తరలించారు. డప్పువాయిద్యాలు మేళతాళాల మధ్య అందంగా అలంకరించిన ట్రాక్టర్లపై వినాయక విగ్రహాన్ని కూర్చోబెట్టి ఊరేగింపు నిర్వహించి మధిర చెరువులో నిమజ్జనంగావించారు. ఈకార్యక్రమంలో నగరపంచాయతీ వైస్‌ఛైర్‌పర్సన్ దిరిశాల వినోద, గడ్డం రమేష్, శ్రీనివాసరావు, జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

బోనకల్‌లో: మండలంలోని అన్ని గ్రామాలలో గణేష్ నవరాత్రుల సందర్భంగా మండపాలలో పూజాకార్యక్రమాలు కొనసాగుతున్నాయి. బోనకల్ సొసైటీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహం వద్ద ఎస్ఐ వరాల శ్రీనివాస్ దంపతులు పీటలపై కూర్చున్నారు. ప్రత్యేక అలంకరణచేసి మండపాలను ముస్తాబుచేశారు.

ఎర్రుపాలెంలో: స్థానిక రింగ్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన గణేష్ మండపంవద్ద ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు అన్నదానంచేశారు. ఈసందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కూరెళ్ల శంకర్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం నుంచి తన తాత పేరున గణేష్ ఉత్సవాలలో పలు ధార్మిక కార్యక్రమాలకు మరింత ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.

ముదిగొండలో: మండలపరిధిలోని వల్లభిలో గణేష్‌చౌదరి యూత్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వల్లభి శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణమండపంలో అన్నదానకార్యక్రమాన్ని భక్తరామదాసు సొసైటీ అధ్యక్షుడు పోట్ల వెంకటప్రసాద్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు షేక్ మస్తాన్‌బీ, టీఆర్ఎస్ నాయకులు కొడారు వెంకటేశ్వర్లు, పోట్ల సత్యనారాయణ, కొడారు మాధవరావు, సతీష్, కిరణ్, విజయ్, రమణ, పవన్ పాల్గొన్నారు.







నిధానపురంలో అన్నదానం ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎర్రుపాలెం రింగ్‌లో అన్నదాన దృశ్యం, నిమజ్జనానికి తరలివెళ్తున్న సుందరయ్యనగర్ వినాయకుడు

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదం: నాగరాణి



విజయలక్ష్మి దంపతులను సన్మానిస్తున్న దృశ్యం

మధిర టౌన్: ఉపాధ్యాయ వృత్తికి సంఘంలో ఎంతో గౌరవముందని, అటువంటి వృత్తిలో మూడు దశాబ్దాలుగా ఎటువంటి మచ్చ లేకుండా విధులు నిర్వహించటం అభినందనీయమని నగరపంచాయతీ ఛైర్‌పర్సన్ మొండితోక నాగరాణి, ఎంపీడీవో ఆల్బర్ట్ అన్నారు. ఆదివారం మధిరలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ పదవీవిరమణ చేసిన కర్నాటి విజయలక్ష్మి అభినందన సభలో వారు మాట్లాడారు. పౌరులను ఉన్నతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయ వృత్తి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం పద్మావతి, ఎంఈవో ప్రభాకర్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పారుపల్లి వెంకటేశ్వరరావు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వాసిరెడ్డి రామనాథం, ప్రభుత్వ వైద్యుడు డాక్టర్ రవికిషోర్, కౌన్సిలర్ కోనా సుచరిత, ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్ శివపార్వతి పాల్గొన్నారు.

సేవాదళ్ యూత్‌కాంగ్రెస్ కమిటీల సమావేశం

ఎర్రుపాలెం: మండలకాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జమలాపురం బంజర కొత్తపాలెం తదితర గ్రామాలలో సేవాదళ్ యూత్ కాంగ్రెస్ కమిటీలతో సమీక్షా సమావేశాలను నిర్వహించారు. ఈసందర్భంగా మండలాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని పంచాయతీ, గ్రామాలలో కాంగ్రెస్ బలోపేతానికి గ్రామకమిటీలు కృషిచేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో బండారు నరసింహారావు, కడియం శ్రీనివాసరావు, బాషా మండల కాంగ్రెస్ గ్రామశాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

దాతృత్వం గొప్ప గుణం : ఏసీపీ సురేష్‌కుమార్

చింతకాని: దాతృత్వం గొప్పదని ఖమ్మం ఏసీపీ సురేష్‌కుమార్ అన్నారు. మండలపరిధిలోని ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామంలోని పాఠశాల భవనానికి రంగులు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికన్నా వందలాది మందిని విద్యావంతులను చేసే బడి గొప్పదని, ప్రతిఒక్కరూ ఆయాగ్రామాలలో ఉన్న పాఠశాలల అభివృద్ధికి సహాయసహకారాలు అందించాలన్నారు. ఒక వ్యక్తి పేరు ప్రఖ్యాతలు పొందటానికి అతను చదువుకున్న విద్యాలయాలు కారణమన్నారు. ఫౌండేషన్ కోర్‌ట్రాస్టు సభ్యుడు బయ్యన బాబు మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలలో పాల్గొని సేవచేయడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యం.అబ్రహం, సర్పంచ్ ఆళ్ల రవీందర్ పాల్గొన్నారు.

'యువతకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలం'

మధిర రూరల్: యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించటంలో ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని డీవైఎఫ్ఐ ఖమ్మంజిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ విమర్శించారు. మధిరలోని బోడేపూడి భవన్‌లో జరిగిన డీవైఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. కేసీఆర్ ఎన్నికలకు ముందు నిరుద్యోగులు, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాయమాటలు చెబుతూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 60లక్షల నిరుద్యోగ సైన్యానికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు సంపసాల వెంకటనారాయణ, దోర్నాల వేణు, గుమ్మా ముత్తారావు, మందా సైదులు, ప్రభాకర్, నాగరాజు, అశోక్, రంగా, రామారావు, పాల్గొన్నారు.

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్ల అందజేత

పెనుబల్లి: వీఎం బంజర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కొంతమంది విద్యార్థులకు సప్తపది లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం ప్లేట్లను అందజేశారు. వీఎం బంజర్‌కు చెందిన సప్తపది లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మిట్టపల్లి జనార్ధన్ ఉన్నత పాఠశాలలోని పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనం భుజించేందుకు ప్లేట్లను క్లబ్ ద్వారా అందజేస్తున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎస్‌కె.అబ్దుల్ కలాం, దీవెన మంగపతిరావు, పడగల రవి, చవ్వా బాబూరావు, వెంకటేశ్వరరావు, నాళ్ల జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ జానపద కళాకారుల దినోత్సవం



కళాకారుల దినోత్సవ వేడుకల దృశ్యం

మధిర టౌన్: అంతర్జాతీయ జానపద కళాకారుల దినోత్సవాన్ని ఆదివారం మధిరలో ఘనంగా నిర్వహించారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత నాగరాజు ఆధ్వర్యంలో ఈవేడుకలు జరిగాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న జానపద కళలను పూర్తిస్థాయిలో వెలుగులోకి తీసుకువచ్చి కళలను ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాకారులు రామబ్రహ్మం, వంశీ, శ్రావణి, సాయి, సుకుమార్, నాగబాబు, కళ్యాణ్ పాల్గొన్నారు.

సినిమాలు



మధిర

● శాంతి	జయ జానకీ నాయక
● శ్రీలక్ష్మీ శ్రీనివాస	నేనే రాజు.. నేనే మంత్రి
● వాసవి	లై

'బ్లాకు'బండ బహిర్గతం

వాణిజ్య అవసరాలకు రాయితీ సిలిండర్లు ● పక్కదారి పడుతున్న ప్రభుత్వ ఆశయం

(ఆంధ్రజ్యోతి- ఖమ్మం)
'ప్రతి పేదోడి ఇంట్లో గ్యాస్ కనెక్షన్ ఉండాలి. పేద మహిళలు జీవితాలు పొగబారిపోకూడదు'... ఇదీ కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. ఆ లక్ష్యాన్ని చేరుకునే క్రమంలోనే ప్రతీ లబ్ది దారుడికీ రాయితీపై వంటగ్యాస్‌ను అంది స్తోంది. కానీ జిల్లాలో మాత్రం అది పక్కదారి పడుతోంది. పేదోడి ఇంట్లో ఉండాల్సిన గ్యాస్ బండ బ్లాక్ మార్కెట్‌కు తరలుతోంది. వినియోగదారులకు అందించాల్సిన సిలిండర్లను కొందరు వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కళాశాల హాస్టళ్లు, ఫంక్షన్‌హాళ్లలో రాయితీ సిలిండర్లు దర్శనమిస్తున్నాయి. కాసులకు కక్కుర్తిపడుతున్న కొందరు వ్యక్తులు రాయితీపై వచ్చే సిలిండర్లను నల్లబజారుకు తరలిస్తున్నారు. పలువురు వాణిజ్య సముదాయాల నిర్వాహకులు ఏకంగా అక్రమ కనెక్షన్లు తీసుకుని మరీ గ్యాస్ వినియోగిస్తున్నారు. ప్రభుత్వం సంవత్సరానికి పన్నెండు సిలిండర్లు సబ్సిడీపై ఇస్తోంది. దానిని ఆసరాగా చేసుకున్న కొందరు పెద్దలు వేరువేరు పేర్లతో డొమెస్టిక్ కనెక్షన్లు తీసుకుని వాటిని వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారు. కొందరైతే వాహనాల గ్యాస్ కిట్లకు ఉపయోగిస్తున్నారు. దీంతో రోజురోజుకు గ్యాస్ వినియోగం పెరుగుతోంది. ఈ క్రమంలో అక్రమార్జనకు అలవాటుపడిన కొందరు వ్యక్తులు ఏజెన్సీలతో కుమ్మక్కయి సిలిండర్లను నల్లబజారుకు తరలిస్తున్నారు.

కోకొల్లలుగా రీఫిల్లింగ్ సెంటర్లు

ఖమ్మం నగరంలోని సరిత క్లినిక్ సెంటర్, జెండాల సెంటర్, మామిళ్లగూడెం.. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటా రెండా ప్రతి బజారులోనూ ఒక రిఫిల్లింగ్ సెంటర్ దర్శనమిస్తోంది. ఇది కేవలం ఖమ్మం నగరంలోనే కాదు ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో యథేచ్ఛగా సాగుతోంది. గ్యాస్ అక్రమవినియోగం పెరిగిన కొద్దీ.. రీఫిల్లింగ్ సెంటర్లు కూడా కోకొల్లలుగా పెరిగిపోయాయి. ఇళ్లలోనే కేంద్రాలు ఏర్పాటు చేసి వినియోగదారుడి అవసరాన్ని బట్టి రేటును నిర్ణయించి ఇష్టారీతిగా గ్యాస్ అక్రమవ్యాపారం సాగిస్తున్నారు. అయితే ఈ వ్యవహారమంతా బహిరంగంగానే జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలతో పాటు మామూళ్ల మత్తులోనే వారు నిమ్మకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎప్పుడో ఒకసారి పత్రికల్లో వార్తాకథనాలు వచ్చిన రెండుమూడు రోజులపాటు హడావిడి చేసిన అధికారులు ఆ సమయంలో నామమాత్రంగా తనిఖీలు నిర్వహించి గ్యాస్‌బండలను స్వాధీనం చేసుకోవడం మళ్లీ దాని గురించి పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

రెండు జిల్లాల్లో ఇలా....

ఖమ్మం, భద్రాద్రి జిల్లాలో మొత్తం 28గ్యాస్ ఏజెన్సీలున్నాయి. ఆయా ఏజెన్సీల కింద 6లక్షల 92వేల 800 కనెక్షన్లు ఉన్నాయి. వాటిలో మొత్తం 6లక్షల 55వేల 120డొమెస్టిక్ కనెక్షన్లు ఉండగా వాటిల్లో సింగిల్ సిలిండరు కనెక్షన్లు 3లక్షల 23వేల 450, డబుల్ సిలిండరు కనెక్షన్లు లక్షా 98వేల 670, దీపం కనెక్షన్లు లక్షా33 వేలు ఉన్నాయి. కాగా కమర్షియల్ కనెక్షన్లు కేవలం 37వేల 680మాత్రమే ఉన్నాయంటే గృహావసర సిలిండర్లను వాణిజ్యానికి ఏ స్థాయిలో ఉపయోగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యవహారంలో ఏజెన్సీల పాత్ర కూడా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

తిలాపాపం తలా పిడికెడు....

సామాన్య మధ్యతరగతి కుటుంబాల్లో గ్యాస్ వినియోగం తక్కువగా ఉండటం వ్యాపారులకు వరంగా మారుతోంది. ఆయా కుటుంబాల అవసరాలకు పోను మిగిలిన సిలిండర్లను లబ్ధిదారుల పేరుతో తీసుకుంటున్నారు. లబ్ధిదారులతో బుక్ చేయించి అసలు రేటుపై రూ.100, రెండువందలు అదనంగా చెల్లించి సిలిండర్లను తీసుకెళ్తున్నారు. ఆ నగదుకు తోడు సబ్సిడీ నగదు కూడా ఖాతాలో చేరుతుండటంతో లబ్ధిదారులు కూడా అదనపు సిలిండర్లను అమ్ముకుంటున్నట్టు తెలుస్తోంది. అలా కొన్ని కుటుంబాల వారు ఒక్కొక్కరి పేరు మీద, వేర్వేరు ఏజెన్సీలలో కనెక్షన్ పొందుతున్నట్టు సమాచారం. వాస్తవానికి సామాన్య, మధ్య తరగతి కుటుంబాల వారు ఏడాదికి 4నుంచి ఐదు సిలిండర్లను మాత్రమే వినియోగిస్తుండగా మిగిలినవన్నీ బ్లాక్ తరలిస్తున్నట్టు తెలుస్తోంది. వారి వద్ద కొనుగోలు చేసి బ్లాక్ తరలిస్తున్న రిఫిల్లింగ్ సెంటర్ల నిర్వాహకులు, వ్యాపారులు వెంటనే వాటిని కమర్షియల్ గ్యాస్ బండలోకి ఎక్కించుకుని ఖాళీ బండలను తిరిగి ఇస్తున్నారు.

ప్రభుత్వ ఖజానాకు గండి

సబ్సిడీపై అందించే 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధర రూ.481 మాత్రమే... ఈ చొప్పున కిలో గ్యాస్ ధర కేవలం రూ.34మాత్రమే. అదే వాణిజ్యపరమైన అవసరాలకు వినియోగించే 19కిలోల సిలిండర్ ధర రూ.1060 ఉంది. ఈ లెక్కన కిలో ధర రూ.56పడుతోంది. వాణిజ్యపరమైన గ్యాస్ ధర రూ.14.2 కేజీలకు లెక్కిస్తే రూ.792 పడుతోంది. ఈ రెండు బండలకు సుమారు రూ.311వరకు వ్యత్యాసం ఉండటంతో కొందరు వాణిజ్య అవసరాలకు కూడా గృహ అవసరాల సిలిండర్లను వాడుతున్నారు. ఇలా నిత్యం సుమారు 600నుంచి వెయ్యి సిలిండర్లు పక్కదారి పడుతున్నట్టు అంచనా. ఈ క్రమంలో ప్రభుత్వానికి రోజుకు రూ.3లక్షలు, నెలకు సుమారు రూ.కోటికి గండి పడుతున్నట్టు తెలుస్తోంది.

పలుమార్లు కథనాలు ప్రచురించిన 'ఆంధ్రజ్యోతి'

డొమెస్టిక్ సిలిండర్లు పక్కదారి పడుతున్నాయని, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారనీ గతంలో 'ఆంధ్రజ్యోతి' పలుమార్లు కథనాలు ప్రచురించింది. అయినప్పటికీ సంబంధిత శాఖ అధికారులు మౌనంగా ఉండటం వెనుక పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. కాగా శనివారం టాస్క్‌ఫోర్స్ దాడులు నిర్వహించడంతో బ్లాకులో బండ కాస్త బహిర్గతమైంది. దాంతో 'ఆంధ్రజ్యోతి' కథనాలు అక్షరసత్యమని తేలింది. కేవలం ఒక్కరోజులో 9 రిఫిల్లింగ్ సెంటర్లలో దాడులు నిర్వహిస్తేనే 73 సిలిండర్లు దొరికాయంటే హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, ఫంక్షన్ హాళ్లలో దాడులు నిర్వహిస్తే ఇంకెన్ని గ్యాస్‌బండలు బహిర్గతమవుతాయోనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

ఇప్పటికైనా అధికారులు స్పందించి వంట గ్యాస్ పక్కదారి పట్టకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇక పటిష్టం

● ట్రాఫిక్ కేసుల విచారణ ఇక సివిల్ పరిధిలోకి

ఖమ్మం క్రైం: ట్రాఫిక్ పోలీస్ విభాగం ఇకపై ఎన్‌ఫోర్స్‌మెంట్‌కే పరిమితం కానుంది. ట్రాఫిక్ కేసుల విచారణ విధులను సివిల్ పోలీసులకు బదలాయించటంతో ట్రాఫిక్ విభాగానికి చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇక మరింత పటిష్టం కానుంది. హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో అమలవుతున్న ఈ విధానం ఇటీవల అన్ని ట్రాఫిక్ స్టేషన్లకు వర్తింపచేశారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కేసులను నమోదు చేసుకోవటంతోపాటు వాటి విచారణను ఇప్పటి వరకు ట్రాఫిక్ విభాగమే నిర్వహిస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన, చనిపోయిన వారి వివరాల నమోదు, సంబంధిత సంస్థల నుంచి పరిహారం, తదితర విచారణలు ట్రాఫిక్ పోలీసులే నిర్వహిస్తున్నారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌గా ఉన్నతి చెందటంతో ట్రాఫిక్ విభాగాన్ని పటిష్టం చేయాలని నిర్ణయించారు. గత నెలలో ఖమ్మం ట్రాఫిక్ పోలీస్ విభాగాన్ని పరిశీలించిన వరంగల్ రేంజ్ ఐజీ నాగిరెడ్డి ట్రాఫిక్ కేసుల విచారణ విధులను సివిల్‌కు బదలాయించనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఇటీవల ఉత్తర్వులు విడుదలయ్యాయి. ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పటిష్టంలో భాగంగా ఖమ్మం ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు అదనపు సిబ్బందిని నియమించనున్నారు. కొత్త సిబ్బంది నియామకమైతే ట్రాఫిక్ సిబ్బంది సంఖ్య రెట్టింపు కానుంది. ప్రస్తుతం ట్రాఫిక్ విభాగంలో ఒక సీఐ అయిదుగురు ఎస్ఐలతో 70 మంది విధులు నిర్వహిస్తుండగా ఇకపై వారి సంఖ్య 140 కానుంది. దీంతో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పకడ్బందీగా అమలు చేయనున్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలను నడపటం, హెల్మెట్ లేకుండా బండినడపటం వంటివి అరికట్టనుండటంతోపాటు నగరంలో ట్రాఫిక్ కూడళ్ల వద్ద వాహన నియంత్రణ మెరుగు పరచనున్నారు. నిషేధ ఉత్తర్వులు ఉన్న ప్పటికీ ఎన్‌ఫోర్స్‌మెంట్ పటిష్టంగా అమలు కాకపోతుండటంతో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తీవ్రమైన విషయం విదితమే.. ఇకపై ఎన్‌ఫోర్స్‌మెంట్ విధులు సమర్థవంతం కానుండటంతో వాహన ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉందని పోలీస్ అధికారులు అంచనా వేస్తున్నారు.

జిల్లాలో వాహన ప్రమాదాల వివరాలు

సంవత్సరం	-	వాహన ప్రమాదాలు	-	మృతి	-	గాయాలు
2014- 15	-	505	-	425	-	350
2015-16	-	475	-	454	-	2076

గురుకులంలో అదనపు భవనాల నిర్మాణానికి చర్యలు

గురుకుల విద్యాలయాల సంస్థ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణరెడ్డి


గురుకులాలను సందర్శిస్తున్న అధికారులు

వైరా: వైరాలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలకు అవసరమైన నూతన భవనాల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ రాష్ట్ర కార్యదర్శి ఏ.సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఏజీఓ జీ.వసంతరావు, డీఈ యూసఫ్‌తో కలిసి ఆదివారం వైరాలోని గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలను కార్యదర్శి సత్యనారాయణరెడ్డి సందర్శించి పరిశీలించారు. వసతులు, చదువులపై ఆరా తీశారు. విద్యార్థినులకు వసతి గృహం సరిపడా లేని విషయాన్ని గమనించిన రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణరెడ్డి నూతన భవనాల నిర్మాణానికిగానూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ వానిరెడ్డి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ వి.నాగభూషణం, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ బి.సుజాత, బి.రమ, సుదర్శన్‌రావు, కృష్ణారావు పాల్గొన్నారు.

సమానత్వంతోనే దేశాభివృద్ధి

●విశ్రాంత హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్


సదస్సులో మాట్లాడుతున్న జస్టిస్ చంద్రకుమార్

బైపాస్‌రోడ్: ఆర్థిక, రాజకీయ, సాంఘిక సమానత్వంద్వారానే భారతదేశం అభివృద్ధి చెందనుందని విశ్రాంత హైకోర్టుజడ్జి చంద్రకుమార్ అన్నారు. ఆదివారం ఖమ్మం లోని టీటీడీసీ భవనంలో బీఆర్‌అంబేద్కర్ ప్రజాసంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ అధ్యక్షతన సమగ్ర అభివృద్ధిపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ చంద్రకుమార్ మాటాడారు. దేశంలోని మెజారిటీ ప్రజలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం అవకాశాలు సిద్ధించినప్పుడే మహనీయుల త్యాగాలు సాఫల్యం చెందుతాయన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లగడిచినా నేటికీ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల జీవితాల లో ఆశించిన మార్పు రాలేదన్నారు. గిరిజన ఆదివాసి దళితులపై దాడులు, గ్రామ బహిష్కరణలు జరగడం భారతదేశ ప్రజాస్వామ్యవ్యవస్థకే సవాల్‌గా మారిందన్నారు. పేదరికం, నిరుద్యోగం అవినీతిని పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ప్రజలు ప్రజాస్వామిక వాదులు సిద్ధంకావాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ప్రత్యేక అధికారి సుబ్బారావు మాట్లాడుతూ.. సామాజిక మానవత్వం సాధించి నప్పుడే అంబేద్కర్ ఆశయం సిద్ధిస్తుందని, రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగం పొందిన ఉద్యోగులు అంబేద్కర్ ఆశయసాధనలో ముందుండాలన్నారు. కార్యక్రమంలో న్యాయవాది సుగుణారావు, ఏపూరి వెంకటేశ్వర్‌రావు, పిండిప్రోలు రామ్మూర్తి, కత్తినెహ్రూ, కనకయ్య, పాలకుర్తి కృష్ణ, మోహన్‌రావు,లక్ష్మణ్‌రావు, ప్రేమ్‌కుమార్, మోహన్, షకీనా, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

వైశ్యుల ఐక్యతకు కృషి చేయాలి

వైశ్యమహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దోసపాటి వెంకటేశ్వరరావు


సమావేశంలో మాట్లాడుతున్న దోసపాటి వెంకటేశ్వరరావు


పాల్గొన్న ఆర్యవైశ్య ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: ఆర్యవైశ్యుల ఐక్యతకు, ఆర్యవైశ్య మహాసభ, సంఘం ప్రతిష్టతలో ప్రతీ ఒక్క ఆర్యవైశ్యుడుకృషి చేయాలని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దోసపాటి వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆదివారం త్రీటౌన్‌లోని వాసవీ కన్యకాపరమేశ్వరి కళ్యాణం మండపంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఎన్నికల నిర్వాహణ సంఘ సమావేశ నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా దోసపాటి పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజులలో ఎదురయ్యే సవాళ్లను సమష్టిగా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య కార్పొరేషన్, వెనుకబడిన తరగతి వారుగా (ఈబీసీ) గుర్తించే విధంగాకృషి చేస్తుందన్నారు. గ్రామ, పట్టణ, మండల, జిల్లా, రాష్ట్రకమిటీలను త్వరితగతిన పూర్తిచేసి సంఘం బలోపేతంకావాలని అన్నారు.

ఎన్నికలు మంచివాతావరణంలో జరగాలి

ఆర్యవైశ్య మహాసభ ఎన్నికలు పోటీతత్వంతో కాకుండా మంచివాతావరణంలో జరగాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా కన్వీనర్ కొదుమూరి జగన్నాథం అన్నారు. ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతీ ఆర్యవైశ్యుడు సభ్యత్వం నమోదు చేయించుకోవాలన్నారు. ఇటీవల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ప్రతిభ చూపిన సంఘం నాయకులకు సన్మానం చేశారు. సమావేశంలో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి అత్తలూరి ఉమామహేశ్వరరావు, కార్యవర్గసభ్యుడు నాల్ల మనోహర్, యువజన సంఘం అధ్యక్షుడు కొదుమూరి దయాకర్, మాజీఅధ్యక్షుడు కొత్త జనార్దన్‌రావు, పులిపాటి ప్రసాద్ మాజీ ప్రధాన కార్యదర్శులు కొదుమూరి మధుసూదన్‌రావు, వీరవల్లి సురేంద్రనాథ్, కుంచకర్ర నగేష్, గెల్లా కృష్ణవేణి, మాడిశెట్టి మదన్, గుమ్మడివెల్లి శ్రీనివాస్, గోళ్లరాధాకృష్ణమూర్తి, అన్ని మండల అధ్యక్ష కార్యదర్శులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 1, 9




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్‌లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్‌ఎన్‌ఎన్	10	07

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	13
వందగదుల సదనం	62	48
శ్రీరామ సదనం	18	12
టీటీడీ సదనం	26	16
సౌమిత్రి సదనం	30	19

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671

● భద్రాచలం రామయ్య



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	25	33
కొత్తగూడెం	24	33

త్రిబుల్ తలాక్ పరిష్కారంతో..

ఆకలి, నిరుద్యోగం పోతుందా?

తలాక్‌పై సుప్రీంకోర్టు కేంద్రానికి సూచనలు చేసింది
పేదల అకౌంట్లోకి రూ.15 లక్షలు జమ అయ్యాయా?
ముస్లిం లా బోర్డులో సంస్కరణల కోసం చైతన్యయాత్రలు
జమా అతే ఇస్లామీహింద్ తెలంగాణ-ఒడిషా రాష్ట్రాల అధ్యక్షుడు మహ్మద్‌ఖాన్



మాట్లాడుతున్న మహ్మద్‌ఖాన్

కొత్తగూడెం క్రైం: దేశంలో మరే ఇతర సమస్య లేనట్లు త్రిబుల్‌తలాక్‌ను కేంద్రం చాకచక్యంగా తెరమీదకు తీసుకువచ్చిందని జమా అతే ఇస్లామీహింద్ తెలంగాణ-ఒడిషా రాష్ట్రాల అధ్యక్షుడు హమీద్ మహ్మద్‌ఖాన్ ఆరోపించారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జమా అతే ఇస్లామిహింద్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్రిబుల్‌తలాక్ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వలేదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (1937 షరియత్ అప్లికేషన్ యాక్ట్ (దీన్నే ముస్లిం లా బోర్డుగా పిలుస్తారు) ప్రకారం తలాక్ సుప్రీంకోర్టు పరిధిలోకి కూడా రాదని ఆయన స్పష్టం చేశారు. అయితే త్రిబుల్ తలాక్ విషయమై సుప్రీంకోర్టు మాత్రం కేంద్రానికి ఆరు నెలల్లో చట్టం చేయాలని మాత్రమే సూచనలు చేసిందని అన్నారు. ఎన్డీఏ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు కావస్తున్నా... ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేదని, పేదల అకౌంట్లలోకి రూ.15 లక్షల జమ చేస్తామన్న వాగ్ధానం ఏమైందని ఆయన ప్రశ్నించారు. స్విస్‌బ్యాంకుల్లో దాగి ఉన్న నల్లధనం దేశంలోకి తిరిగి తీసుకురాలేక పోయారని, నగదు రద్దు తరుణంలో ఏర్పడిన ఆర్థిక అనిశ్చితి ఇంకా కొనసాగుతూనే ఉందని ఆరోపించారు. దేశంలో జరిగే ఘటనలకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో దేశానికి ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డేరా లాంటి ఘటనలు కశ్మీర్, శ్రీనగర్ ఇతర ప్రాంతాల్లో వేరే మతం వాళ్లు చేసి 37 మంది ప్రాణాలు బలికి కారణమయ్యేదుంటే పరిస్థితులు మరోలా ఉండేవని ఆయన అన్నారు. వ్యక్తులను, మతాలను వేరుచేసి చూడటం సరికాదని ఆయన ఆగ్రహం చేశారు. డేరాలో గుర్మిత్‌సింగ్‌పై తీర్పు వెలువడిన గంటల వ్యవధిలోనే పంజాబ్, హర్యాణా, ఢిల్లీ, రాజస్థాన్‌లో అల్లర్లు తీవ్రస్థాయిలో జరిగాయని ఆయన పేర్కొన్నారు. పండుగ రోజునే ఇలా జరుగుతున్న ఆయా రాష్ట్రాల్లోని ఇంటలిజెన్స్, నిఘా విభాగంతో పాటు పోలీసులు, కేంద్ర బృందాలు ఏ మాత్రం అదుపుచేయలేకపోయాయని పేర్కొన్నారు.

త్రిబుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న మూడు కోట్ల మంది ముస్లిం మహిళలతో సంతకాలు సేకరించామని, వాటి ప్రతులను సుప్రీంకోర్టుకు అందజేయనున్నట్లు తెలిపారు. గోరు పెరిగింది కదా... అని వేలిని నరుక్కోలేమని...కేవలం గోరు తీస్తే సరిపోతుందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ముస్లిం లా బోర్డులో సంస్కరణలు తీసుకువస్తే సరిపోతుందని, లా బోర్డులో సంస్కరణలు తీసుకురావాలని కోరుతూ దేశవ్యాప్తంగా జమా అతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో చైతన్యయాత్రలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో జమా అతే ఇస్లామి హింద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ బాసిత్, పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె.గాజీ సలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

15న కొత్తగూడేనికి రేవంత్‌రెడ్డి

కార్మిక పోరుబాటకు హాజరు: తుళ్లూరి



ఖమ్మం మామిళ్లగూడెం: సింగరేణి కార్మిక ఎన్నికలను పురస్కరించుకుని సెప్టెంబరు 15న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కార్మిక పోరుబాటను నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య తెలిపారు. ఈ మేరకు ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రేవంత్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రమణ, బ్రహ్మయ్య తదితరులు పోరుబాట కార్యక్రమంపై చర్చించారు. 15న కొత్తగూడెంలో సింగరేణి కార్మిక పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. పోరుబాట కార్యక్రమంలో ఎల్ రమణ, పెద్దిరెడ్డి, ఎమ్మెల్యే సండ్రవెంకటవీరయ్య పాల్గొంటారని బ్రహ్మయ్య తెలిపారు.

కనీస సౌకర్యాల కల్పనే లక్ష్యం

గురుకులాల్లో నాణ్యమైన విద్య
దశలవారీగా విద్యాలయాల అప్‌గ్రేడ్
గురుకుల విద్యాలయాల రాష్ట్ర సెక్రటరీ సత్యనారాయణరెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న సత్యనారాయణరెడ్డి

ఏన్కూరు: రాష్ట్రంలోని గురుకుల విద్యాలయాల్లో కనీస సౌకర్యాలు, నాణ్యమైన విద్యనందించడమే లక్ష్యమని గురుకుల విద్యాలయాల సంస్థ సెక్రటరీ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన ఖమ్మం జిల్లా ఏన్కూరులోని బాలుర గురుకుల విద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 35గురుకుల విద్యాలయాలు ఉన్నాయని, రెండు జూనియర్ కళాశాలలు ఉన్నాయన్నారు. వీటిలో ఆరు గురుకుల విద్యాలయాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేశామన్నారు. మిగతావి కూడా దశలవారీగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. అన్ని గురుకుల విద్యాలయాల్లో సమస్యలను తెలుసుకుంటున్నామని వాటిని పరిష్కరించి కావల్సిన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పదోతరగతి పరీక్షల్లో నూరుశాతం ఫలితాలు సాధించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని, 15గురుకుల విద్యాలయాల్లో నూరుశాతం ఫలితాలు సాధించామని తెలిపారు. ఫెయిల్ అనే మాట రాకుండా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలో 194మోడల్ స్కూల్స్ ఉన్నాయని ఇక కొత్తవి మంజూరయ్యే అవకాశాలు లేవన్నారు. గురుకుల విద్యాలయాల్లో ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేసి కొరత లేకుండా చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏజీవో వసంతరావు, డీఈ యూసఫ్, ప్రిన్సిపాల్ జితేంద్రప్రసాద్, వైరా గురుకుల విద్యాలయ ఎస్ఎంసీ చైర్మన్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాస్టల్‌ను సందర్శించిన అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి

ఏన్కూరు: మండల పరిధిలోని తిమ్మారావుపేట సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని ఆదివారం సత్తుపల్లి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి నాగేశ్వరరావు సందర్శించారు. రిజిస్ట్రర్లను పరిశీలించారు. మెనూ అమలవుతుందా లేదా అనే విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్టల్ ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారి కృష్ణయ్య, సిబ్బంది కృష్ణ, బహదూర్ ఉన్నారు.

సినిమాలు

వైరా- వాసవీ
నేనే రాజు- నేనే మంత్రి
ఏన్కూరు- లక్ష్మీనరసింహా
నేనే రాజు- నేనే మంత్రి

అధికారులు లేని గ్రామసభలు ఎందుకు?

● గ్రామస్థుల ఆగ్రహం

ఏన్కూరు: మండల పరిధిలోని జన్నారం, తిమ్మారావుపేట గ్రామాల్లో ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభలు ఆదివారం జరిగాయి. అయితే సోషల్‌ఆడిట్ బృందం సభ్యులు మాత్రమే హాజరయ్యారు. అధికారులు ఎవరూ హాజరుకాకపోవడంతో గ్రామస్థులు ఆగ్రహించారు. ఉపాధి పనులు చేసినప్పటికీ ఉపాధి కూలీ చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతుందని, నెలలతరబడి రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, బ్యాంకుల్లో సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని కూలీలు తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం కానప్పుడు, అధికారులు రానప్పుడు గ్రామసభలు ఎందుకని గ్రామసభలను బైకాట్ చేసి వెళ్లిపోయారు.

మద్యం నియంత్రణ విధానాన్ని అమలుచేయాలి: ఐద్వా

వైరా: రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్య నియంత్రణ విధానాన్ని అమలుచేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాచర్ల భారతి డిమాండ్ చేశారు. వైరాలో ఆదివారం దేవభక్తిని లక్ష్మీతులసి, వేదగిరి కళావతి, తోట కృష్ణవేణి అధ్యక్షవర్గంగా జరిగిన ఐద్వా పట్టణ మహాసభలో ఆమె ప్రసంగించారు. మద్యం దుకాణాలు గుడి, బడులకు 50మీటర్ల దూరంలో ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. బెల్టుషాపులు ఎత్తివేయాలని లేనట్లయితే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఐద్వా జెండాను సీనియర్ నాయకురాలుసుశీల ఆవిష్కరించారు. జిల్లా నాయకురాళ్లు మెరుగు రమణ, మచ్చా మణి, బండి పద్మ, వైరా ఎంపీపీ బొంతు సమత, మల్లెంపాటి నర్మద, నర్వనేని ఆదిలక్ష్మీ, గుడిమెట్ల రజిత, కళావతి, ప్రమీల పాల్గొన్నారు.

గోదావరి జలాలు కలుషితం కాకుండా చర్యలు

ఆడబిడ్డగా జిల్లాను కాపాడుకుంటాం ● గార్లొడ్డు దేవాలయంలో రేణుకాచౌదరి

ఏన్కూరు: గోదావరిజలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటామని సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్విరాల్‌మెంట్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి అన్నారు. ఆదివారం మణుగూరు వెళ్తూ మార్గమధ్యంలోని గార్లొడ్డు శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీలకు ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు రేణుకాచౌదరిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ భద్రాచలం పేపర్‌బోర్డు ద్వారా కెమికల్స్ గోదావరి నీళ్లలోకి విడుదల చేస్తున్నారంటూ ఫిర్యాదులు రావడంతో సందర్శించేందుకు వెళ్తున్నామని తెలిపారు. అలా జరుగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. గోదావరి జలాలు కలుషితమైతే భవిష్యత్‌లో ఇబ్బందులు ఏర్పడతాయని నివారణ చర్యలు తీసుకుంటామన్నారు. పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా తొలిసారిగా మహిళనైన తనకు ఆపదవి రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఖమ్మం జిల్లా శాశ్వత ఆడబిడ్డగా పనిచేస్తూ జిల్లాను కాపాడుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ సూర్యప్రకాశరావు, స్థానిక నాయకులు స్వర్ణ నరేంద్రకుమార్, ఉప్పెర్ల ఆనందప్రసాద్, సర్పంచ్ భూక్యా నర్సీ, నాగేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్, పగడాల మంజుల, కృష్ణయ్య, ప్రధాన అర్చకులు నాగరాజాచార్యులు, వేణుగోపాలాచార్యులు పాల్గొన్నారు.


పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు


రేణుకాచౌదరికి సన్మానిస్తున్న దేవస్థానం అధికారులు


గార్లొడ్డు దేవాలయంలో ఎంపీల పూజలు

గిట్టుబాటు ధర కోసమే రైతు సమన్వయ కమిటీలు

ఎమ్మెల్యే మదన్‌లాల్

వైరా: రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ నిరంతరం శ్రమిస్తున్నారని వైరా ఎమ్మెల్యే మదన్‌లాల్ పేర్కొన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఎకరాకు రూ.ఎనిమిదివేల నిధులు ఇచ్చేందుకు రైతు సమన్వయకమిటీలు ఏర్పాటు కార్యక్రమం దేశంలోనే ఒక విప్లవాత్మకమైన కార్యక్రమం అని అభిప్రాయపడ్డారు వైరా మండలంలోని అష్ణగుర్తి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కొంతమంది ఎమ్మెల్యే మదన్‌లాల్ సమక్షంలో ఆదివారం టీఆర్ఎస్‌లో చేరారు. ఆయన మాట్లాడారు. ప్రతి రైతుకు భూమిమీద యాజమాన్య హక్కు కల్గేవిధంగా ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం సర్వేచేపట్టిందని చెప్పారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని చెప్పారు. అష్ణగుర్తి, గన్నవరం సర్పంచ్‌లు గుమ్మా చంద్రకళ, కోరె వెంకటేశ్వర్లు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారావు, వైరా సొసైటీ అధ్యక్షుడు తాతా రంగారావు, టీఆర్ఎస్ మండలకమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఇరుపార్శపు భాస్కర్‌రావు, కస్తాల నాగకోటేశ్వరరావు, నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, మండెపూడి సత్యనారాయణ, సూర్యదేవర శ్రీధర్, మాదినేని ప్రసాద్, ఆకుల ప్రసాద్, షేక్.పాషా, కేవీ.సుబ్బారావు, గుజ్జర్లపూడి దేవరాజు, తన్నీరు నాగేశ్వరరావు, నూకల ప్రసాద్, పెరుమాళ్ల కృష్ణమూర్తి, నిర్మల, ఎన్ఆర్ఐ వెంకటరమణ పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే మదన్‌లాల్

ఆరోగ్యమే మహాభాగ్యం



మాట్లాడుతున్న పరమహంస శివానందపురి, హాజరైన ప్రజలు

వైరా: ప్రతి ఒక్కరూ తమ మనస్సు, శరీరం ఆహ్లాదకరంగా ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాల్సిన అవసరముందని నచికేత సేవావాహిని మాతాజీ పరమ హంస శివానందపురి పేర్కొన్నారు. మానసిక వత్తిడి నివారణకు సంబంధించి ఆదివారం వైరాలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యంగా మసులుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పాల్గొన్న అనేకమంది తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

రైతుల పక్షాన నిలబడేది టీఆర్ఎస్సే

వైరా మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పుల్లయ్య


మాట్లాడుతున్న ఏఎంసీ వైస్ చైర్మన్ రాయల పుల్లయ్య

కొణిజర్ల: ఎప్పటికి రైతుల పక్షాన నిలబడేది టీఆర్ఎస్ ప్రభుత్వమేనని వైరా మార్కెట్ కమిటి వైస్‌చైర్మన్ రాయల పుల్లయ్య, టీఆర్ఎస్ జిల్లా నాయకులు బానోతు బాలాజీ తెలిపారు. మండల పరిధిలోని తనికెళ్ళలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు (ఎంపీవర్గం) పోట్లశ్రీను అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సోమ్లానాయక్, జిల్లా నాయకులు డేరంగుల బ్రహ్మం, వైరా మార్కెట్ కమిటి డైరక్టర్‌లు కోసూరి శ్రీను, కొనకంచి మోష మండల నాయకులు కిలారు మాదవరావు, చింతనిప్పు నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ట్రస్ట్ ద్వారా స్వచ్ఛంద కార్యక్రమం

మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో ఎంపీ ట్రస్ట్ ద్వారా గ్రామంలోని నూతనంగా నిర్మాణం చేపట్టిన కోదండరామాలయానికి మట్టితోలకాల కోసం ఎక్సకవేటర్‌ను అందించారు. 20 రోజులు మండలంలో స్వచ్ఛంద కార్యక్రమాలకు జేసీబీని ఉపయోగిస్తామని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

గణేష్ మండపాలలో ప్రత్యేక పూజలు

ఏన్కూరు: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దేవాలయాల్లోనూ, ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వినాయక మండపాల్లోనూ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఏన్కూరు, టీఎల్‌పేట, తిమ్మారావుపేట, కేసుపల్లి, బీఎన్‌తండా, రేపల్లెవాడ, శ్రీరాంపురంతండా తదితర గ్రామాల్లో పూజలు జరుగుతున్నాయి.

కూరగాయలతో అంలకారం

కారేపల్లి: కారేపల్లిలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడిని కమిటి సభ్యులు అదివారం కూరగాయలతో అలంకరించారు. కమిటీ అధ్యక్ష కార్యదర్శులు గోడుగు శ్రీనివాస్‌రావు, నర్సింగ్ ఉమామాహేశ్వరరావు, ఆలయపూజారి ఈశ్వర శాస్త్రీ, కంచిరమేష్, వాకాటి సురేష్, తురక నారాయణ, సంపత్, సారంగాపాణి, రాంబాబు, రామారావు, రాందాసు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గణేష్ మండపాల్లో వినాయక పూజలు ఘనంగా నిర్వహించారు.



ఏన్కూరులో పూజలు చేస్తున్న భక్తులు


కారేపల్లిలో వినాయకుడికి కూరగాయలతో అలంకరణ

తాలిపేరు పరవళ్లు..

ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తివేత ● వరద పోటెత్తే అవకాశం



చర్ల: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల మండలం, ఛత్తీస్‌గఢ్‌లో కురుస్తున్న వర్షాలకు చర్ల మండల పరిధి లోని తాలిపేరు ప్రాజెక్టులోకి వరదనీరు వస్తోంది. దీంతో ఆదివారం ఉదయం అధికారు లు నాలుగు గేట్లు రెండు అడుగుల మేర ఎత్తి 5224 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు వద్ద ప్రస్తుత నీటిమట్టం 73.05 మీట ర్లుగా ఉంది. ఇన్‌ఫ్లో 6200 క్యూసెక్కులు కాగా అవుట్ ఫ్లో 225 క్యూసెక్కులుగా ఉంది. ఆదివారం అర్ధరాత్రి, సోమవారం ఉదయం ప్రాజెక్టులోకి నీరు పోటెత్తే అవకాశముందని ప్రాజెక్టు సిబ్బంది తెలిపారు. కాగా ప్రాజెక్టును చూడటానికి సందర్శకులు పోటెత్తుతున్నారు.

నిండుకుండలా వైరా ప్రాజెక్టు

17 అడుగులకు చేరిన నీటిమట్టం ● అప్రమత్తమైన అధికారులు



వైరా: మధ్యతరహాకు చెందిన వైరా రిజర్వాయర్ నీటిమట్టం ఆదివారం సాయంత్రానికి 17అడుగులకు చేరుకుంది. జిల్లాలోని ఈ ప్రాజెక్టులో నీటిమట్టం స్వల్పంగా పెరుగుతోంది. పూర్తిస్థాయి నీటిమట్టానికి 1.6అడుగుల దూరంలో ఉంది. మరో రెండురోజుల పాటు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణశాఖ ప్రకటించిన నేపథ్యంలో క్యాచ్‌మెంట్ ఏరియా లో వర్షాలు కురిసినట్లయితే రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండే అవకాశముంది. కుండపోత వర్షాలున్నందన ఏ క్షణమైనా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండే అవకాశమున్నందున అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.

గ్రానైట్‌పై జీఎస్టీని తగ్గించాలి

ఖమ్మంలో గ్రానైట్ పరిశ్రమల యజమానుల ర్యాలీ ● దీక్షకు పలువురి సంఘీభావం

ఖమ్మం కలెక్టరేట్/ టౌన్/ అర్బన్: కేంద్రప్రభుత్వం గ్రానైట్ పరిశ్రమపై విధించిన 28శాతం జీఎస్టీని తక్షణమే తగ్గించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ఖమ్మంలో గ్రానైట్ యజమానులు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలకు టీడీపీ



దీక్షకు సంఘీభావం తెలుపుతున్న రేణుకాచౌదరి

జిల్లా అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య సంఘీభావం తెలిపారు. కలెక్టరేట్ ఎదుట ధర్నాచౌక్ లో శిబిరానికి వెళ్లి ఆయన కనకమేడల సత్యనారాయణ, తదితరులను పరామర్శించారు. నిరవధిక దీక్షల శిబిరాన్ని రాజ్యసభ సభ్యురాలు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్‌పర్సన్ రేణుకాచౌదరి సందర్శించి, అసోసియేన్ నేతలకు సంఘీభావం తెలిపారు. టీయూడబ్ల్యూజే నాయకులు ఆకుతోట ఆదినారాయణ, ఇస్మాయిల్ దీక్ష శిబిరాన్ని సందర్శించి గ్రానైట్ యాజమానులు చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపారు. సంఘీభావం తెలిపిన వారిలో మానుకొండ రవికిరణ్, శ్రీనివాసరావు, చిర్రా రవి, అమరవరపు కోటేశ్వరరావు, పురుషక్షత్తం, జక్కుల వెంకట రమణ, నాగరాజు, పాషా, సాయి, శ్రీనివాస్, కోటేశ్వరరావు తదితరులన్నారు. గ్రానైట్ యజమానుల దీక్షకు ప్రముఖ గ్రానైట్ వ్యాపారి గాయత్రి రవి సంఘీభావం తెలిపారు. గ్రానైట్ పరిశ్రమలపై జీఎస్టీని 28శాతంనుంచి ఐదు శాతానికి తగ్గించాలని డిమాండ్‌తో గ్రానైట్ అసోసియేషన్ నేతలు చేపట్టిన నివరధిక దీక్షలకు మద్దతు గ్రానైట్



సంఘీభావం తెలుపుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు



ఖమ్మంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

వర్కర్లు, యజమానులు ఆదివారం భారీ ర్యాలీనిర్వహించారు. ఖమ్మంలోని పారిశ్రామిక ప్రాంతంనుంచి (ఐడీఎ) ధర్నా చౌక్‌వరకు ప్రదర్శన నిర్వహించారు. గ్రానైట్ పరిశ్రమపై విధించిన 28 శాతం జీఎస్టీని తొలగించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం నుంచి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం దీక్షా శిబిరం వద్ద సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్ మాట్లాడారు. రూ.వేల కోట్ల అప్పులు ఎగవేసే బడా పారిశ్రామివేత్తలకు రూ. ఏడు లక్షల కోట్ల రాయితీ ప్రకటించిన ప్రభుత్వం ఉపాధి కల్పించే పరిశ్ర మలపై మోయలేని భారం మోపటం శోచనీ యం అన్నారు. ఆందోళనలో సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు మాట్లాడుతూ గ్రానైట్ ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. విద్యుత్ ఛార్జీలు తదితర భారంతో కునారిల్లుతున్న గ్రానైట్ పరిశ్రమపై జీఎస్టీ భారం మోపటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. ఆందోళనలో సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటి నేతలు అఫ్రోజ్ సమీనా పాల్గొన్నారు.

రఘువంశ శ్రేష్ఠుడు శ్రీ సీతారామచంద్రస్వామి

మూలవరులకు ప్రత్యేక అభిషేకం



రామాలయంలో వికలాంగుల సంస్థ ఛైర్మన్



స్వామి వారి సన్నిధిలో వర్ధన్నపేట ఎమ్మెల్యే

భద్రాచలం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి మూలవరులకు ఆదివారం ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమయంలో స్వామి వారి పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నిత్య కల్యాణ మండపంలో స్వామి వారికి నిత్య కల్యాణం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అంతకు ముందు స్వామి వారిని నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్రనామార్చన తొలుత నిర్వహించారు. అనంతరం నిత్య కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్త్ర బంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు.

స్వామి వారి సేవలో ఎంపీ, ఎమ్మెల్యేలు

రాజ్యసభ ఎంపీ ఎస్ఆర్ బాల సుబ్రహ్మణ్యంతో పాటు కుటుంబ సభ్యులు రంగ సాయి రామకృష్ణతో కలిసి శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆంజనేయస్వామి ఆలయం, లక్ష్మీతాయారు ఆలయం,లో పూజలు నిర్వహించారు. వరంగల్ జిల్లా వర్దనపేట ఎమ్మెల్యే ఎ. రమేష్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. రాష్ట్ర వికలాంగుల కమిటీ ఛైర్మన్ కె.వాసుదేవ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తరామదాసు కీర్తనల సీడీ ఆవిష్కరణ

అక్కినేని పెద్ది పురుషోత్తం రావు గానం చేసిన శ్రీ రామదాసు కీర్తనల సీడీని రామాలయంలో దేవస్థానం ఈవో ప్రభాకర శ్రీనివాస్ ఆవిష్కరించారు. సుశీలా దివాకర్ క్రియేషన్స్‌పై రూపొందించిన భక్తిగీతాలు భక్తులను ఆకట్టుకుంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కరుణాకర్ పాల్గొన్నారు.



కీర్తనల సీడీని ఆవిష్కరిస్తున్న దృశ్యం

స్వచ్ఛ పర్యావరణమే భవిష్యత్ తరాలకు ఆస్తి

- అన్ని సమస్యలపై కేంద్రానికి నివేదిక ఇస్తాం
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి
- జిల్లాలో పర్యటించిన ఎంపీల బృందం
- వెలుగుమట్ల పార్కును పరిశీలించిన కమిటీ
- వనజీవి రామయ్య దంపతులకు అభినందన
- గ్రానైట్ అసోసియేషన్ దీక్షకు సంఘీబావం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-ఖమ్మం)

స్వచ్ఛమైన పర్యావరణమే భవిష్యత్ తరాలకు మనం అందించే ఆస్తి అని రాజ్యసభ సభ్యురాలు, కేంద్ర పార్లమెంటరీ అడవులు, కాలుష్యం సైన్సు అండ్ టెక్నాలజీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి పేర్కొన్నారు. గాలినీరు కలుషితమైతే మానవ మనుగడ సాధ్యంకాదన్నారు. అడవులు, పర్యావరణం, సైన్సు అండ్‌టెక్నాలజీపై రెండుజిల్లాల్లో క్షేత్ర స్థాయిలో అధ్యయనంచేసి ఆయా అంశాలతో పాటు సమస్యలపై కేంద్రానికి నివేదిక అంది స్తామని రేణుకాచౌదరి పేర్కొన్నారు. గోదావరి నదిని కాపాడుకునేందుకు ప్రత్యేక పరిరక్షణబోర్డు ఏర్పాటు చేయాలని కేంద్రానికి నివేదిస్తామని ఆమె వివరించారు. ఆదివారం చైర్‌పర్సన్ రేణుకా చౌదరితో పాటు 15మంది పార్లమెంట్ సభ్యులు స్టాండింగ్ కమిటీబృందం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటిం చింది. ఈ బృందంలో ఎంపీలు సుక్కాంసింగ్ యాదవ్, రామ కృష్ణ, నాగేంద్రసింగ్, విక్రం ఉస్సెండి, నానాపాటిల్, శివాజీ పాటిల్, సీపీ నారాయణన్, ప్రసన్న ఆచార్య, మహ్మద్‌బషీర్, ఎస్ఆర్ బాలసుబ్రహ్మణ్యం, వందనచౌహాన్, దడ్డన్‌మిశ్ర, పంకజ్‌చౌదరి ఉన్నారు. బృందానికి కూసుమంచి మండలం నాయకన్‌గూడెం వద్ద గిరిజన సాంప్రదాయ నృత్యంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట జీఎస్టీని తగ్గించాలని గ్రానైట్ అసోసియేషన్ నాయకులు చేస్తున్న ఆమరణ దీక్షా శిబిరాన్ని రేణుకాచౌదరి సందర్శించి సంఘీబావం తెలిపారు. తరువాత ఖమ్మం అర్బన్ మండలంలోని వెలుగుమట్లలో వన ఉద్యాన యోజన పథకం కింద రూ.5కోట్లతో నిర్మిస్తున్న అర్బన్ పార్కు పనులను కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా స్టాండింగ్ కమిటీ సభ్యులు మొక్కలు నాటారు. డీఎఫ్‌వో సునీల్ ఎస్.హీరామత్, ఎఫ్‌డీవో ప్రకాష్ రావు, సతీష్‌కుమార్, రేంజర్ ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, కలెక్టర్ లోకేష్‌కుమార్ తోపాటు జిల్లా అటవీ సంరక్షణా ధికారి నర్సయ్య పార్కు ఏర్పాట్లు గురించి వివరించారు. అనంతరం రేణుకాచౌదరి విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అడవులు, పర్యావరణం గోదావరిలో జలకాలుష్యం, పలుపరిశ్రమల నుంచి వెలువడుతున్న కాలుష్యంపై ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. దీనిపై స్టాండింగ్ కమిటీ పరిశీలన నిర్వహించి కేంద్రానికి నివేదిక ఇస్తుందన్నారు. జిల్లాలో ఐటీసీ బీపీఎల్, హెవీవాటర్‌ప్లాంట్ తదితర పరిశ్ర మల నుంచి వెలువడుతున్న వ్యర్థాలతో గోదావరి కలుషితమవుతుందన్నారు. స్వచ్ఛమైన పర్యావరణమే భవిష్యత్ తరాలకు మనమిచ్చే ఆస్తులు అన్నారు. ఇప్పటికే దేశంలో పలురాష్ట్రాల్లో తమ కమిటీ పర్యటించి కేంద్రానికి 300కు పైగా నివేదికలు అందించిందని వివరించారు. రైతులకు సైన్స్ అండ్ టెక్నాలజీ ఎంత వరకు ఉపయోగ పడుతుందో కూడా తమ స్టాండింగ్ కమిటీ అధ్యయనం చేస్తోందని తెలిపారు.


ఖమ్మంలో విలేకరులతో మాట్లాడుతున్న రేణుకాచౌదరి

'వనజీవి' రామయ్యను అభినందించిన స్టాండింగ్ కమిటీ

రామకోటిని ఆదర్శంగా తీసుకుని వనకోటి కింద కోటి మొక్కలు నాటిన వనజీవి, పద్మశ్రీ అవార్డు గ్రహీత రామయ్య దంపతులను స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, ఎంపీలు రామయ్య దంపతులను అభి నందించారు. మహానుబావులు మరణిం చిన తర్వాత వారిని విగ్రహాలలో చూసుకుంటామని, వనజీవి రామయ్య మాత్రం ఆయన నాటిన ప్రతి మొక్కలోను కనిపిస్తారని చైర్‌పర్సన్ రేణుకాచౌదరి తెలిపారు. రామయ్య దంపతులు పర్యావరణ పరిరక్షణకు, అడువులు అభివృద్ధికి చేస్తున్న కృషి అందరికి ఆదర్శం కావాలన్నారు. అనంతరం పార్లమెంట్ సభ్యుల బృందం ప్రత్యేకంగా సమావేశమైంది. జిల్లా అటవీశాఖ అధికారులు, కేంద్ర నగర వన ఉద్యానయోజన పథకం కింద చేపడుతున్న వెలుగుమట్ల అర్బన్ ఫారెస్టుపార్కు పనుల గురించి తెలి పారు. ఈ సందర్భగా పార్కులోని మొక్కలు ఇతర అంశాలపై కమిటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు.


వనజీవి రామయ్య దంపతులతో కలిసి ఖమ్మం వెలుగుమట్ల పార్కులో మొక్క నాటుతున్న రేణుక

స్టాండింగ్ కమిటీచైర్‌పర్సన్‌గా క్షేత్రస్థాయికి కమిటీని తీసుకెళ్లి ఎంతో కృషి చేస్తున్నారని పలువురు ఎంపీలు ఆమెను అభినందించారు.

ఎంపీల బృందానికి నాయకన్‌గూడెం వద్ద ఘనస్వాగతం

కూసుమంచి: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అడవుల పరిస్థితి, పెరుగుతున్న కాలుష్యంపై అధ్యయనం చేసేందుకు గాను.. ఆదివారం జిల్లాకు చేరుకున్న స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి నేతృత్వంలోని పార్లమెంటరీ ఎంపీల బృందానికి జిల్లా సరిహద్దు నాయకన్‌గూడెం వద్ద ఘనస్వాగతం లభించింది. రేణుక చౌదరితో పాటు ఎంపీలు శుక్రాంసింగ్ యాదవ్, రంగసాయి రామకృష్ణ, నాగేంద్రసింగ్, విక్రం హసండీ, నానా పటోల్, శివాజీ బాతిల్, సీపీ నారాయణ, ప్రసన్నాచార్య, మహ్మద్ బషీర్, పంకజ్ చౌదరి, వందనాచౌహాన్, డాటన్‌మిత్ర, బాలసుబ్రమన్యన్ తదితరులు ఉన్నారు. రెండు రోజుల పాటు వీరు ఇరుజిల్లాల్లో పర్యటించనున్నారు. వారికి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలకగా.. మహిళా కార్యకర్తలు నృత్యాలు చేశారు. ఎంపీ రేణుక కూడా వారితో కలిసి కొద్దిసేపు డాన్స్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రేణుకాచౌదరి విలేకరులతో మాట్లాడారు. ఇరుజిల్లాల్లో పార్లమెంటరీ కమిటీ పర్యటించి... పలు అంశాలపై అధ్యయనం చేసి నివేదికను గోప్యంగా ఉంచనున్నట్లు తెలిపారు.


స్వాగతం పలుకుతున్న దృశ్యం

నీటి కాలుష్య నియంత్రణపై దృష్టి

- పరిశ్రమల వ్యర్థాలతో నదీజలాలు కలుషితం
- కాలుష్య నియంత్రణకు ప్రభుత్వానికి నివేదిక
- సాగుకు సాంకేతికతను అనుసంధానించాలి
- 'మద్దతు' అడిగేతే జైల్లో పెడతారా
- పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి
- బృందం సభ్యులతో భద్రాద్రి జిల్లాలో పర్యటన
- నేడూ పలు ప్రాంతాల సందర్శన

(కొత్తగూడెం-ఆంధ్రజ్యోతి): పీల్చే గాలి తర్వాత అత్యంతముఖ్యమైన నీరు పరిశ్రమల వ్యర్థాల వల్ల కలుషితమవుతోందని రేణుక ఆవేదన వ్యక్తం చేశారు. వీటి నియంత్రణకు చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నాయని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి మండిపడ్డారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆదివారం పలువురు రాజ్యసభసభ్యులతో జిల్లాకు వచ్చారు. ఈసందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం రవి హైబ్రిడ్స్ వ్యవసాయక్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పవిత్ర భద్రాచలం క్షేత్రంలోని గోదావరి జలాలు సమీపంలోని ఒక పరిశ్రమ ద్వారా కలుషిత మవుతున్నాయని, పాల్వంచలోని కేటీపీఎస్ కర్మాగారం నుంచి వచ్చే బూడిద కిన్నెర జలాలను కలుషితం చేస్తున్నాయని అనేక దఫాలుగా తనకు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. అన్నం పెట్టే రైతన్న చేతులకు బేడీలు, జైళ్లపాలు, అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం బాధాకరమన్నారు. రైతులపై కేసులా? బేడీలు వేసి జైళ్ల పాలు చేస్తారా? అన్నదాతలకు ఇచ్చే గౌరవం ఇదేనా? అంటూ టీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

కర్మాగారాల వ్యర్థాలతో జలాలు కలుషితం

కర్మాగారాల వ్యర్థాల వల్ల నదీజలాలు కలుషితమవుతున్నాయని, పత్రికల్లో వస్తున్న కథనాలు ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదుల మేరకు ఆ దిశగా నివేదికలు సిద్ధంచేసి కేంద్ర ప్రభుత్వానికి అందజేసేందుకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ బృందం పరిశీలన నిమిత్తం జిల్లాకు వచ్చిందని రేణుక తెలిపారు. భద్రా చలం గోదావరి, కిన్నెరసాని జలాలు కలుషితమవుతున్నాయని, సింగరేణి ఓపెన్ కాస్ట్ వల్ల చుట్టూపక్కల ఉన్న గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. బాధిత గ్రామాల్లో కాలుష్య నియంత్రణ కోసం ప్రత్యేక నివేదికను తయారు చేస్తామని స్పష్టం చేశారు. సింగరేణి ప్రభావిత గ్రామాల్లో భూనిర్వాసితులకు ఉపాధి మార్గాలు చూపాలని కొందరు యువకులు ఇచ్చిన ఫిర్యాదులు కేంద్ర ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ తామన్నారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి పార్ల మెంటరీ స్టాండింగ్ కమిటీ బృందం కొత్త గూడెం ఏరియాలోని జీకేఓసీ ప్రాజెక్ట్‌ను వ్యూ పాయింట్ ద్వారా పరిశీలించారు. అక్కడున్న ఫొటో ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ఓసీ వద్ద రేణుకా చౌదరి నేతృత్వంలో పార్ల మెంటరీ కమిటీ మొక్కలు నాటారు. ఏడో షాఫ్ట్ అండర్ గ్రౌండ్ పరిశీలించి కార్మికులకు సింగరేణి సంస్థ అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలపై ఆరా తీశారు. అనంతరం పాల్వంచలోని కేటీపీఎస్‌ను సందర్శించేందుకు బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో జూలూరుపాడు నుంచి కొత్త గూడెం ప్రాంతాల వరకు ఘన స్వాగతం పలికారు. వంద లాది మంది కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ర్యాలీని నిర్వ హించారు. గిరిజన కొమ్ము నృత్యాలతో స్వాగతం పలికారు.

గార్లొడ్డు ఆలయంలో రేణుక పూజలు

ఏన్కూరు: ఇరుజిల్లాల్లో పర్యటనకు వచ్చిన సైన్స్ అండ్ టెక్నాలజీ ఎన్విరాన్‌మెంట్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకా చౌదరి ఆదివారం మణుగూరు వెళ్తూ మార్గమధ్యంలోని గార్లొడ్డు శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీలకు ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజలనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ భద్రాచలం పేపర్‌బోర్డు ద్వారా కెమికల్స్ గోదావరి నీళ్లలోకి విడుదల చేస్తున్నారంటూ ఫిర్యాదులు రావడంతో సందర్శించేందుకు వెళ్తున్నామని తెలిపారు. అలా జరుగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ సూర్యప్రకాశరావు, స్థానిక నాయకులు స్వర్ణ నరేంద్రకుమార్, ఉప్పెర్ల ఆనందప్రసాద్, సర్పంచ్ భూక్యా నర్సీ, నాగేశ్వరరావు, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న రేణుకాచౌదరి


భద్రాద్రి జిల్లా సుజాతనగర్‌లో ట్రాక్టర్ నడుపుతున్న రేణుక, పక్కన కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ


సుజాతనగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రేణుక


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఓ మండపం వద్ద ఏర్పాటు చేసిన 'శంఖు' గణపతి


పాల్వంచలోని కేటీపీఎస్ మండపంలో పూజల్లో పాల్గొన్న విద్యార్థులు


ఖమ్మం ద్వారకానగర్ రిషిత టవర్స్‌లో పూజలు...


వైరాలో 61 నైవేద్యాలతో బుజ్జి గణపయ్యకు నివేదన


ఏన్కూరులో...

విఘ్నరాజా నమో నమః

నవరాత్రోత్సవాల్లో భాగంగా మూడోరోజు గణనాథుడు విశేష పూజలందుకున్నాడు. జిల్లాలో పలుచోట్ల స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. మూడో రోజు కావడంతో భద్రాచలం గోదావరిలో వినాయక నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి.


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం అనంతారంలో పూజలందుకుంటున్న గణనాథుడు


కారేపల్లి మండలం కేంద్రం పెద్దమ్మతల్లి ఆలయంలో కూరగాయలతో అలంకరించిన గణేశుడు


చంద్రుగొండలో పూజలు చేస్తున్న భక్తులు


ఖమ్మంలో...


ఖమ్మంలో ఓ గృహిణి తయారు చేసిన పిండి గణపతి ప్రతిమ


భద్రాచలం గోదావరిలో నిమజ్జనానికి గణనాథుడిని తీసుకొస్తున్న చిన్నారులు


భద్రాచలం గోదావరిలో గణనాథుడిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో వినాయకుడిని నిమజ్జనానికి ఊరేగింపుగా తీసుకెళ్తున్న దృశ్యం



ఉద్యోగ ఉపాధ్యాయుల ప్రాథమిక నిబంధనలు



తల్లాడ: ఉపాధ్యాయల నియామకం, విధుల్లో చేరిన తర్వాత ప్రభుత్వం కొన్ని ప్రాథమిక నిబంధనలను నిర్దేశించింది. ఆ రూల్స్‌ను ప్రతీ ఒక్క ఉద్యోగి తప్పనిసరిగా పాటించాల్సిందేనని ప్రభుత్వం పేర్కొంది. ఎఫ్ఆర్ 12(ఏ) శాశ్వత పోస్టు లోకి ఇద్దరు అంతకంటే ఎక్కువమంది ఉద్యోగులను ఒకేసారి నియమించరాదు. ఎఫ్ఆర్12(బీ) ఒక ప్రభుత్వ ఉద్యోగిని ఒకేసారి రెండు లేక అంత కంటే ఎక్కువ పోస్టుల్లో నియమించరాదు. ఎఫ్ఆర్12(సీ) ఉద్యోగి సెలవులో ఉంటే ఆపోస్టులో మరొకరిని నియామకం చేయకూడదు. ఎఫ్ఆర్15(బీ) ఉద్యోగి ఒక్కరోజు కూడా మెడికల్ లీవ్ పెట్టుకోవచ్చు. ఎఫ్ఆర్18 గవర్నమెంట్ అపాయింట్‌చేస్తే తప్ప ఏ ఉద్యోగిక ఒకేసారి ఐదుసంవత్సరాల కంటే ఎక్కువ సెలవు మంజూరు చేయకూడదు.

పరమ పవిత్రం.. తులసీ పత్రం



ఖమ్మం సాంస్కృతికం: ఎవరింటిలో తులసీవనం ఉంటుందో ఆ ఇల్లు సర్వతీర్థస్వరూపమై వర్ధిల్లుతుంది. యమదూతలు అక్కడకు రాలేరు. సర్వపాప సంహారకమైన ఈ తులసీవనాన్ని ఎవరు ప్రతిష్ఠిస్తారో, వారికి యమధర్మరాజును దర్శించేపని ఉండదు. అంటే నరకానికి వెళ్లరని పుణ్యాత్ములై స్వర్గాన్నే పొందుతారని భావం. గంగాస్నానం, నర్మదా దర్శనం, తులసీ సేవనం, ఈ మూడూ సమాన ఫలదాయకాలేనని పెద్దలు చెబుతున్నారు. తులసినీ ప్రతిష్ఠించినా, తడిపినా, తాకినా, పెంచినా, మానసిక శారీరక పాపాలేగాక, మాటల వలన పాపాలూ కూడా మటుమాయమై పోతాయి. తులసి గుత్తులతో శివ, కేశవులను అర్చించువారు ఖచ్చితంగా మోక్షాన్ని పొందుతారనడంలో ఎటువంటి సందేహం లేదు. పుష్కరాది తీర్థాలు నదులు, విష్ణాది దేవతలు తులసి దళాలతో నివసిస్తుంటారు. ఎన్ని పాపాలు చేసిన వాడైనా సరే శరీరానికి తులసి మట్టిని పూసుకుని మరణిస్తాడో .. వారిని చూసేందుకు కూడా యముడు భయపడతాడని పురాణాలు చెబుతున్నాయి.

జాతిపిత మహాత్ముడంటే

నాకెంతో ఇష్టం

పుసులూరి సతీష్, వ్యవసాయాధికారి, ఖమ్మం



- ఖమ్మం వ్యవసాయం

చుక్క రక్తం చిందకుండా రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్య పునాదులు కదల్చిన యోధుడు మహాత్మాగాంధీ అంటే నాకెంతో ఇష్టం. పల్లె, పట్టణం తేడాలేకుండా ప్రజలందరికీ అన్నం పెడుతున్న రైతన్న అంటే ఎంతో గౌరవం అంటున్నారు వ్యవసాయాధికారి పుసులూరి సతీష్. 'ఆంధ్రజ్యోతి' ఆత్మీయ పలుకరింపుతో ఆయన మాట్లాడారు. ఆ ముచ్చట మీకోసం..

పొలం గట్లపై నడవడం గొప్ప అనుభూతి

వ్యవసాయమంటే నాకెంతో ఇష్టం. మాది వ్యవసాయ కుటుంబం కావడంతో సాగు పనుల్లో అనుభవం ఉంది. కలుపు తీసేటప్పుడు, నాటేసే సమయంలో రైతులు , కూలీలు అలసట మరవడం కోసం పాడే పాటలు ఎంతో బాగుంటాయి.

పీజీలో హిందీ నేర్చుకున్నా..

ఖమ్మం నగరంలోనే ఇంటర్ వరకు చదివా. డిగ్రీ, పీజీ ఉత్తర ప్రదేశ్‌లో పూర్తిచేశా. చౌదరి చరణ్‌సింగ్ వర్సిటీలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ రోజులు మరువలేనివి. యూపీలో తప్పని పరిస్థితుల్లో హిందీ నేర్చుకున్నా. అక్కడి మిత్రులు ఇప్పటికీ టచ్‌లో ఉన్నారు.

ఏనుగెక్కినంత సంబరం

ఏఈవోగా మొదటి పోస్టింగ్ జీళ్లచెర్వులో వచ్చింది. తర్వాత బోనకల్ వెళ్లా. ప్రస్తుతం ఖమ్మం జిల్లాకేంద్రంలో పనిచేస్తున్నా. పోస్టింగ్ మొదటి రోజు హాజరుపట్టీలో సంతకం పెడుతున్నప్పుడు ఏనుగు ఎక్కినంత సంబరపడ్డా.

అమ్మా, నాన్న నాకు స్నేహితులు

నాన్నగారు వెంకటేశ్వర్లు, అమ్మ సులోచన ఎంతో ప్రోత్సహించారు. వారు నాతో స్నేహితుల మాదిరిగా ఉండేవారు. అన్ని విషయాలు పంచుకునేవాడిని. ప్రతీ సమస్యను వారి సలహాలతోనే అధిగమించా.

జీవిత భాగస్వామి సహకారం

జీవన యానంలో తోడున్న నా సతీమణి శ్రీతులసి నా మొదటి శ్రేయోభిలాషి. ప్రతీ సందర్భంలో నేను ప్రత్యేకంగా కనిపించాలని కోరుకునే మంచి నేస్తం. సెలవు రోజుల్లో కుమారు చాణక్యతో గడపడం నాకెంతో ఇష్టం.

సమయం చాలా విలువైంది

యువత సమయం విలువను గుర్తించాలి. వృథా చేయకుండా ప్రణాళికతో లక్ష్యాన్ని చేరుకోవాలి.



రుచి ఎక్కువ.. కారం తక్కువ

పాలీహౌస్‌లో క్యాప్సికం సాగు ● ఏడాది పొడవునా దిగుబడి

వంటకమేదయినా పచ్చిమిర్చి వేస్తే ఆ రుచే వేరు. అదే పచ్చిమిర్చిని నేరుగా కూరగా వండితే.. ఆహా అనాల్సిందే.. అందుకు అనువైన క్యాప్సికం రకాలు ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సాగవుతున్నాయి. కాలం ఏదయినా ఏడాది పొడవునా కాపు వచ్చేలా పలు రకాల క్యాప్సికం ను పాలీ హౌస్‌లలో పండిస్తున్నారు. సాధారణ వాతావరణ పరిస్థితులకు భిన్నంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం వల్ల అధిక దిగుబడులు వస్తున్నాయని రైతులు అంటున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలతో సాంకేతిక విధానాలను అవలంబిస్తూ లాభాల బాటలో పయనిస్తున్నారు పలువురు ఔత్సాహిక అన్నదాతలు..



- అశ్వారావు పేట

క్యాప్సికం దీని శాస్త్రీయ నామం' క్యాప్సికమ్ యనమ్'. ఇది పొలనేసి కుటుంబానికి చెందినది. దీని పుట్టుక ఈశాన్యదక్షిణ అమెరికా. కారం తక్కువగా కూరగాయ పంటగా వాడుకలో ఉన్న మిర్చినే క్యాప్సికమ్. దీనినే సిమ్లామిర్చి, బెల్‌పెప్పర్, కూర మిరప , బెంగుళూరు మిర్చి అని కూడా పిలుస్తారు. ఇదే జాతికి చెందిన మిగతా వాటిని సుగంధ ద్రవ్యాలలో వాడుకోగా, దీనిని మాత్రం కూరగాయ పంటగా సాగుచేస్తారు. ఇందులో అధికంగా విటమిన్ ఏ, సీ ఉంటాయి. ఇవి ఆకుపచ్చ, ఎరుపు, నారింజ, పసుపు రంగుల్లో లభిస్తాయి.

పాలీహౌజ్‌లో ఏడాదంతా సాగు..

ఈ పంటను మన రాష్ట్రంలో రబీ సీజన్‌లో మెదక్, రంగారెడ్డి, హైదరాబాదు చుట్టుపక్కల ప్రాంతంలో పండిస్తున్నారు. కాని పాలీహౌస్, షేడ్‌నెట్‌లను ఉపయోగించి సంవత్సరమంత దీనిని సాగు చేయొచ్చు. పాలీహౌస్‌లో సాగు చేయడంవల్ల నాణ్యతగల కాయ మరియు ఉత్పత్తిని అధికంగా పొందవచ్చు. శీతాకాలం రాత్రి వేళల్లో 18-20 సెంటీగ్రేడ్, పగటిపూట ఉష్ణోగ్రత 21-28 సెం.గ్రేడ్ తేమశాతం 60-65శాతం ఉంటే ఈ పంటకు బాగా అనుకూలంగా ఉంటుంది.

నేలలు, మొక్కఎంపిక

నీటి వసతిగల సారవంతమైన, మురుగునీటి సౌకర్యంగల అన్ని నేలలు ఈ పంటలకు అనుకూలం. చౌడ నేలలు పనికిరావు. ఎంచుకునే మొక్క చాలా ఆరోగ్యంవంతంగా ఎటువంటి చీడపీటల సమస్యలు లేకుండా ఎంచుకోవాలి. మొక్క వయస్సు 35-40 రోజులు ఉండాలి. మొక్క ఎత్తు 16-20 సెం.మీల పొడవులో ఉండాలి. మొక్క వేరు వ్యవస్థ చాలా దృఢంగా ఉండాలి. మొక్క నాటేసమయానికి మొక్కకు కనీసం 4-6 ఆకులు ఉండేలా చూసుకోవాలి.



క్యాప్సికమ్ రకాలు

కాలిఫోర్నియ వండర్: కాయలు ఆకుపచ్చరంగులో ఉంటాయి. పంటకాలం 140-150 రోజులు. దిగుబడి ఎకరాకు 6-7 టన్నులు

అర్కబసంత్: కాయలు లేత పసుపురంగులో ఉంటాయి. పంటకాలం 125-140 రోజులు. ఎకరాకు 6-8 టన్నుల దిగుబడినిస్తుంది. ఇది ఖరీఫ్, రబీకి అనుకూలమైంది.

అర్కగౌరవ్: ఇది బెంగుళూరుకు చెందిన రకం. లేతకాయలు. ముదురాకు పచ్చగా ఉండి, పూర్తిగా పెరిగిన దశలో నారింజరంగుకు మారుతాయి. కాయలు చాలా పెద్దవిగా ఉంటాయి. పంటకాలం 125-150 రోజులు. ఎకరాకు 6-8 టన్నుల దిగుబడి వుంటుంది. ఇది ఖరీఫ్, రబీకి అనుకూలమైంది.

అర్కమోహిని: ఇదికూడ బెంగుళూరుకి చెందిన రకం. కాయలు ముదురాకు పచ్చరంగులో ఉంటాయి. కాయలు పండినప్పుడు ఎర్ర రంగుకు మారతాయి. కాయలు చాలా పెద్దవిగా ఉంటాయి. కాయబరువు 15-200 గ్రాములు. 120 రోజులు పంటకాలం. ఎకరాకు 6-8 టన్నులు దిగుబడి. ఇది ఖరీఫ్, రబీకి అనుకూలమైంది.

గ్రీన్‌గోల్డ్ (హైబ్రిడ్): కాయలు ఆకుపచ్చరంగులో ఉంటాయి. ఖరీఫ్, రబీలకు అనువైనవి. వైరస్ తెగుళ్లను తట్టుకుంటుంది. దిగుబడి ఎకరాకు 8-10 టన్నులు. అత్యధిక దిగుబడులు 12-15 టన్నుల వరకు వస్తుంది.

భారత్ (హైబ్రిడ్): కాయలు ముదురాకు పచ్చగా ఉంటాయి. ఎకరాకు దిగుబడి 14-16 టన్నులు. ఇవి కాక మార్కెట్లో రకరకాల రంగులలో ఉన్న క్యాప్సికంను సాగు చేయవచ్చు.

మార్కెట్లో అందుబాటులో ఉన్న రకాలు

ఇందిర: ఇది ఆకుపచ్చరకం కాయ కొంచెము పొడవుగా ఉండి, 180 గ్రాముల బరువు ఉంటుంది. పంటకాలము 150 రోజులు.

పొరబెల్లి: ఇది పసుపుపచ్చ రంగు రకము. కాయ సైజు పెద్దదిగా ఉండి, పొడవు, వెడల్పు సమానంగా ఉంటుంది.

బొంబె: ఇది ఎరుపు రంగు రకము. కాయ ఆకారము ఇందిర మాదిరిగా ఉండి, చిన్నదిగా ఉంటుంది. దిగుబడి ఇందిర కన్న తక్కువ.



విత్తనమోతాదు, నారుమడి తయారీ

50 గ్రా. విత్తనాలు ఒక పాలీహౌస్ యూనిట్‌కు సరిపోతాయి. విత్తనాలు మార్కెట్లో 10 గ్రా. ప్యాకింగ్‌లో లభిస్తాయి. ఒక పాలీహౌస్(560 చ.మీ) విస్తీర్ణంకు సరిపడా నారు పెంచుటకు మీ. వెడల్పు, ఐదు మీ. పొడవుగల మూడు బెడ్స్ సరిపోతాయి. 45 రోజుల వయస్సున్న నారును సాధారణ పరిస్థితుల్లో అయితే సెప్టెంబర్ మాసంలో నాటుకోవాలి. నారుమడిని ఎత్తుగా చేసి 10 కిలోల పశువుల ఎరువు నాలుగు కిలోల వేపపిండి పోసి బాగా కలియబెట్టాలి. చ.మీ.కు 20 గ్రా. కార్బప్యూరాన్ గుళికలు వేస్తే రసం పీల్చు పురుగులు ఆశించవు. నాటిన 12 మరియు 20 రోజులకు ఒకసారి కాపర్ సంబంధిత శిలీంధ్ర నాశమలతో నేల తడిచేలా పిచికారి చేసిన నారుమళ్ల తెగుళ్లను నివారించుకోవచ్చు.

ఘనంగా శ్రీనారాయణగురు 163వ జయంతి

చర్చికాంపౌండ్: బహుజన సమాజ్‌పార్టీ ఖమ్మంజిల్లా ప్రదాన కార్యదర్శి మురళీ ఆధ్వర్యంలో ఖమ్మంజిల్లా కార్యాలయంలో ఆదివారం బహుజన మహనీయుడు, విద్యాప్రదాత శ్రీనారాయణగురు 163వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జోనల్ ఇన్‌చార్జి మట్టెగురుమూర్తి, ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో లక్ష్మణ్‌జాంబవ్, శ్రీనివాస్, సత్యనారాయణ, రజిత, చిట్టిమల్లు తదితరులు పాల్గొన్నారు..

కాలనీల అభివృద్ధికి మరిన్ని చర్యలు

టీఎన్జీవో హౌజ్‌బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు



సొసైటీ సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు

ఖమ్మం కలెక్టరేట్: 'టీఎన్జీవో హౌజ్‌బిల్డింగ్ సొసైటీల్లో ప్రతీసభ్యుడికీ గుర్తింపు కార్డులను ఇవ్వనున్నట్లు' సొసైటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. టీఎన్జీవో కాలనీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఆదివారం టీఎన్జీవో ఫంక్షన్‌హాల్లో హౌజ్‌బిల్డింగ్ సొసైటీ మహాజన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాట్లు కేటాయించి వాయిదాలను చెల్లించని వారు అక్టోబర్ 15 లోగా చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన కోరారు. 50శాతం సభ్యులు రూ.300ల షేర్‌క్యాపిటల్‌ను చెల్లించాల్సి ఉందని వారంతా 15రోజుల్లోగా చెల్లించాలని కోరారు. టీఎన్జీవో కాలనీల్లో వాటర్‌పైపులైన్లు, సైడ్‌డ్రెయిన్లతో పాటు మిషన్‌భగీరథ పనులను సీసీరోడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కూడా యోచిస్తున్నట్లు చెప్పారు. గుడి, మసీదు, చర్చిల నిర్మాణాలకు, సొసైటీ కార్యాలయం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించామని ఏలూరి తెలిపారు. 2012 నుంచి దరఖాస్తు చేసికొని సినియారిటీ ఉన్న వారికి ప్లాట్స్ కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. కొత్తగా సభ్యత్వం తీసుకునే వారికి కూడా ప్లాట్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కోర్టు పెండింగు, విజిలెన్స్ అభ్యంతరాల నేపథ్యంలో రిజిస్ట్రేషన్ చేయడంలేదని అన్నారు. 2016-17 సంవత్సరానికి ఆడిట్ నివేధికలను పూర్తిచేసినట్లు చెప్పారు. సభ్యుల సూచనలు, సలహాల ప్రకారం పలు తీర్మాణాలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.రామయ్య, ఉపాధ్యక్షుడు పెదమల సత్యనారాయణ, కోశాధికారి గుంటుపల్లి వేణుగోపాల్, డైరెక్టర్లు గంగవరపు నరేందర్‌తో పాటు అసిస్టెంట్ రిజిస్టార్లు బుద్దనాయక్, కృష్ణతో పాటు సుమారు 580 మంది సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడటం కనీస బాధ్యత

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి



వెలుగుమట్ల పార్కులో మొక్క నాటుతున్న రేణుకాచౌదరి

ఖమ్మం కమాన్‌బజార్: పర్యావరణం, తాగునీరు కృత్రిమంగా తయారు చేయలేమని వాటిని రక్షించి భవి ష్యత్ తరాలకు అందించాలని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ రేణుకాచౌదరి అన్నారు. ఆదివారం వెలుగుమట్ల అటవీ పార్కును పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులతో పాటు ఆమె సందర్శించారు. ఈసందర్భంగా ఆమె మొక్కలు నాటారు. స్టాండింగ్ కమిటీ సభ్యులు తలో మొక్కనాటి వాటికి వారిపేర్ల ట్యాగ్‌ను ఏర్పాటుచేసి వాటిని రక్షించాలని అధికారులను ఆదేశించారు. మరింత అభివృద్ధిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. అడవులను నరుక్కుంటు పోతే తీవ్రఇబ్బందులు పడాల్సి ఉంటుందన్నారు.. నూతన టెక్నాలజీ ద్వారా పర్యావరణంను కాపాడుకోవడంలో తీవ్రంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. రైతులు పండించే పంటలపై అధ్యయనం, పండ్లుకుళ్లి పోకుండా తదితర అంశాల్లో సైన్సును అతి సామాన్యుడికి అందించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇప్పటికే 300 నివేదికలు అందించినట్టు తెలిపారు.

'నాటిన ప్రతీ మొక్కలో వనజీవి ప్రాణం ఉంటుంది'

ఎంతో మంది మహానుభావులు అమరులై విగ్రహాలకే పరిమితమవుతున్నారని పద్మశ్రీ రామయ్య మాత్రం ఆయన నాటిన ప్రతి మొక్కలో ఆయన ప్రాణంతో జీవించి ఉంటాడని రేణుకాచౌదరి అన్నారు. వెలుగుమట్ల ఫారెస్టు పార్కులో పద్మశ్రీరామయ్యను అభినందించి, ఎంపీలకు పరిచయం చేశారు.

రూ.5కోట్లతో పార్కు అభివృద్ధి

వెలుగుమట్ల పార్కును రూ.5కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్టు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులకు అధికారులు వివరించారు. 250 ఎకరాల్లో చేపట్టన అభివృద్దిని మ్యాప్‌ద్వారా వివరించారు. ఇప్పటికే 30లక్షల రూపాయలతో ముఖద్వారం, పగోడ, సిట్టింగ్ బెంచీలు, కాంపౌండ్, చిల్డ్రన్‌పార్కు, వాకింగ్ పాత్‌లు, రాశీవనం, పంచవటి, ఇతర పనులు ఏర్పాటుచేసినట్టు తెలిపారు. త్వరలో పూర్తిస్థాయిలో అభివృద్ధిచేసి ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్టు వివరించారు.

ఈకార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యుల, ఎంపీలు సుక్కాంసింగ్ యాదవ్, రామకృష్ణ, నాగేంద్రసింగ్, విక్రం ఉస్సెండి, నానా పాటిల్, శివాజిఎపాటిల్‌సీపీ నారాయణన్, ప్రసన్న ఆచార్య, మహ్మద్‌బషీర్, ఎస్‌ఆర్ బాలసుబ్రహ్మణ్యం, వందనచౌహాన్, దడ్డన్ మిశ్ర, పంకజ్‌చౌదరి, కలెక్టర్ లోకేష్ కుమార్, జిల్లాఅటవీ సంరక్షణా అధికారి డాక్టర్ జి.నర్సయ్య, డీఎఫ్‌వో సునిల్‌ఎస్ హీరామత్, ఎఫ్‌డీవో ప్రకాష్‌రావు, సతీష్ కుమార్, రేంజర్‌ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, యడవల్లి కృష్ణ, మలీదు వెంకటేశ్వర్లు, తమ్మిన్ని నాగేశ్వరరావు, కోటేరు వెంకటరెడ్డి, దీపక్, నున్నా రవి, చాగంటి లక్ష్మణ్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

గణనాథునికి ఘన పూజలు



అన్నదానం చేస్తున్న మువ్వా శ్రీవల్లి, డిప్యూటీ మేయర్ మురళి



రోటరీనగర్‌లో గణేష్ నిమజ్జనం కార్యక్రమం..



మెకానిక్ అసోసియేషన్ ఏర్పాటుచేసిన భారీ గణపతి విగ్రహం

ఖమ్మం నగరపరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఆదివారం గణనాథుడి విగ్రహాలకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఖమ్మం రోటరీనగర్, గట్టయ్య సెంటర్, ప్రాంతాల్లో అన్నదానాలు వివిధ సంఘాలు, ఉత్సవ కమిటీల వద్ద ఏర్పాటుచేసిన అన్నదానాలు, పూజలు సందడిగా కొనసాగాయి..మరికొన్ని చోట్ల నిమజ్జన కార్యక్రమాలు కొనసాగాయి..



శ్రీకాణిపాక విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో..



శ్రీరామ్‌నగర్‌లోని గణేష్ మండపం వద్ద పూజకు హాజరైన భక్తులు



కామేపల్లి మండలం బర్లగడెంలో..



'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో మూడోరోజు పూజల దృశ్యం.



శ్రీగణేష్ ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

రహదారికి మరమ్మతులు చేపట్టాలని ఆందోళన

కామేపల్లి: గ్రామంలోని అంతర్గత రహదారికి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు ఆందోళనకు దిగిన సంఘటన మండల పరిధిలోని తాళ్లగూడెం బీసీ కాలనీలో ఆదివారం చోటుచేసుకుంది.ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడారు.బస్టాండ్ సెంటర్ నుండి బండారి రమేష్ ఇంటి వద్దకు వెళ్లే రహదారి వర్షం వస్తే చిత్తడిగా మారి నడవటానికి ఇబ్బందిగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బొంగాని క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

'రజక కులస్థులు సొసైటీలు ఏర్పాటుచేసుకోవాలి'

కామేపల్లి: రజక కులస్థులు సోసైటీలను ఏర్పాటుచేసుకోవాలని తెలంగాణ రజక సంఘం ఖమ్మం జిల్లా కన్వీనర్ వేములపల్లి వీరన్న అన్నారు. మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో తుపాకుల రమేష్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రజక కులస్థులను ప్రభుత్వం ఆదుకునేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.300 కోట్ల బడ్జెట్‌ను కేటాయించటం జరిగిందన్నారు. ప్రతీ రజకుడికి రుణాలు అందించేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు మాచర్ల ఉపేందర్, వెంకటేశ్వర్లు, లింగంపల్లి సతీష్, జూపెల్లి కోటయ్య పాల్గొన్నారు.

'నూతన పింఛన్ విధానాన్ని రద్దుచేయాలి'

ఖమ్మంఎడ్యుకేషన్: ఉద్యోగులకు భద్రతలేని నూతన పింఛన్‌విధానాన్ని వెంటనే రద్దు చేయాలని తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు సూర్యప్రకాశరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. నూతనపింఛన్ విధానంవల్ల జరిగే నష్టాలను ఉపాధ్యాయులకు వివరించారు. తక్షణం పాతపింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు.

నగరంలో సినిమా షూటింగ్



చిత్రంలోని ఓ సన్నివేశం

ఖమ్మంసాంస్కృతికం: తెలంగాణ కళా పరిషత్ ఆధ్వర్యంలో పగిడిపల్లి రాజారావు స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న 'దిరైజ్ ఆఫ్ తెలంగాణ' చిత్రం షూటింగ్‌ను ఆదివారం నగరంలో జరిపారు. 1947నాటికి , 2017లో జరిగిన కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. నటులు రాజీవ్‌సిద్దార్థ్, సిద్ధు, శ్రీనుబాబులపై సన్నివేశాలను చిత్రీకరించారు. ఈచిత్రానికి మాటలు కె.శ్రీనివాస్, కోడైరెక్టర్ నల్ల రాకేష్, పాటలు శ్రీనివాస్, డిసెంబర్ నాటికి చిత్రం విడుదల చేస్తామని దర్శకుడు తెలిపారు.

ఏవీఎం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం

మయూరి సెంటర్: తెలుగుభాష దినోత్సవం సందర్భంగా ఆదివారం మీకోసం ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులోని బాలికల వసతిగృహంలో సెమినార్ నిర్వహించారు. ఈసెమినార్‌కు తెలుగుభాష పండితురాలు ఉరిమళ్ల సునంద హాజరై మాట్లాడారు. మారుతున్న సమాజంలో తెలుగుభాషను మరిచ ఆంగ్లభాష మోజులో పడి తల్లిదండ్రులు మాతృభాషకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గట్టురమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాలస్వామి, నందిపాటి పావని, కన్యాకుమారి, ఉపేంద్ర పాల్గొన్నారు.

'పిల్లలు వివేకానందుడి సూత్రాలను పాటించాలి'

ఖమ్మంఎడ్యుకేషన్: పిల్లలు స్వామి వివేకానందుని సూత్రాలను పాటిస్తూ ఎదగాలని వివేకానంద రాక్‌మెమోరిల్ (కన్యాకుమారి) సభ్యులు లక్ష్మణాచార్య అన్నారు. ఆదివారం స్థానిక వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్స్‌లెన్సీలో జరిగిన బాల వికాస్ శ్రద్ధ శిబిరంలో ఆయన మాట్లాడారు. పిల్లలకు ప్రార్థన, యోగ, ధ్యానం గురించి వివరించారు. పిల్లలకు కథలు చెబుతు వాటిలోని నీతి తెలపాలని సూచించారు. పిల్లల్లో మంచిసేవా భావం పెంపొందాలని ఆయన ఆకాంక్షించారు.

సినిమాలు

● ఆదిత్య	వీఐపీ - 2
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	ఆనందోబ్రహ్మ
● నర్తకి	అర్జున్‌రెడ్డి
● తిరుమల	జయజానకినాయక
● కిన్నెరసాని	వివేకం
● శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

పన్ను తగ్గించే వరకూ పోరాటం

గ్రానైట్‌పై జీఎస్టీ తగ్గించాలి
సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు

మయూరి సెంటర్: కార్పొరేట్ సంస్థల మెప్పుకోసం గ్రానైట్ పై 28 శాతం విధించిన జీఎస్టీని తగ్గించే వరకు పోరాటం ఆపేదిలేదని సీపీఐ జిల్లా కార్యదర్శి బాగంహేమంతరావు అన్నారు. గ్రానైట్‌పై జీఎస్టీని విధించడాన్ని నిరసిస్తూ గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆమరణ నిరాహారదీక్షకు ఆదివారం సీపీఐ జిల్లా సమితి పూర్తిమద్దతుతెలిపింది. అనంతరం జిల్లా కార్యదర్శి బాగం హేమంత రావు మాట్లాడుతూ కేవలం కార్పొరేట్ సంస్థలకోసం కేంద్ర ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుందని విమర్శిం చారు.

ఇప్పటికే సంక్షోభంలో ఉన్న గ్రానైట్ పరిశ్రమను ఆదుకోకపోతే లక్ష మంది కార్మికులు వీధినపడతారని తెలిపారు. మద్దతుతెలిపిన వారిలో జమ్ముల జితేందర్‌రెడ్డి, జానిమియా, సీతామహాలక్ష్మి, మేకల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



దీక్షలు చేస్తున్న వారికి మద్దతు తెలుపుతున్న బాగం హేమంతరావు

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



నోటుపుస్తకాలను పంపిణీ చేస్తున్న మేయర్ పాపాలాల్

ఖమ్మంసాంస్కృతికం: స్థానిక శుక్రవారపేటలో శ్రీగణేష్ నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ పాపాలాల్, కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి కార్యదర్శి జగన్నాధం తదితరులు పాల్గొన్నారు. సుమారు 700 మందికి వీటిని అందించడం జరిగింది. ఈకార్యక్రమంలోస్తంబాద్రి ఉత్సవ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వినోద్ లాహోటీ, కీసర జైపాల్‌రెడ్డి, తవిడబోయిన గోపాల్, మూలగుండ్ల శ్రీమరి, అల్లిక అంజయ్య పాల్గొన్నారు.

లకారం ట్యాంక్‌బండ్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

మయూరి సెంటర్: నగరంలో లకారం ట్యాంక్‌బండ్‌పై ఉదయం, సాయంత్రం వాకింగ్‌చేసే వాకర్స్ ఆదివారం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా నూతలపాటి నాగేశ్వరరావు, గౌరవ సలహదారుడిగా రిటైర్డు ఏఎస్‌పీ ప్రతాపరెడ్డి, రిటైర్డుపీఆర్ ఎస్ఈ రామకోటిరెడ్డి, కమిటీ మెంబర్లుగా లక్ష్మణమూర్తి, మల్లెల హనుమంతరావు, పి.ఉపేందర్, అన్వర్, తన్నీరు వెంకటేశ్వర్లు, 21మంది సభ్యులతో ఎన్నుకున్నారు. ఈకమిటీ కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, చావా నారాయణరావు, మేడా ప్రశాంతలక్ష్మిల ఆధ్వర్యంలో జరిగిన ఈకమిటీలో వాకర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ కర్నాటి కృష్ణ

బీసీ సంక్షేమ హాస్టల్‌ను తనిఖీచేసిన ఆర్డీవో

ఖమ్మంటౌన్: నగర పరిధిలోని జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ హాస్టల్లో ఆదివారం ఖమ్మం ఆర్డీదవో టి.పూర్ణచంద్రం తనిఖీలు నిర్వహించారు. ఈహాస్టల్‌లో కలుషిత ఆహారం తిని గతంలో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈనేపథ్యంలో ఆదివారం ఆర్డీవో పూర్ణచంద్రం అర్బన్ ఎమ్మార్వో శ్రీలత, ఖానాపురంహవేలీ సీఐ నాగేంద్రాచారితో కలిసి ఆహారపదార్థాలను తనిఖీచేశారు. హాస్టల్‌లో 160మంది విద్యార్థులు ఉండగా వారికి వండిన ఆహారపదార్థాలను పరిశీలించారు. వర్షాలు పడుతున్న సమయంలో సీజనల్ వ్యాధులు వచ్చేఅవకాశం ఉండడంతో ఆహార పదార్థాలు విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని ఆర్డీవో ఆదేశించారు.



హాస్టల్‌లో తనిఖీచేస్తున్న ఆర్డీవో

'బినామీ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి'

మయూరి సెంటర్: నగరంలో బినామీ పేర్లమీద ప్రభుత్వ భూములను పాసుపుస్తకాలు తయారు చేయించుకున్న బడాబాబులు వదిలి ప్రభుత్వం సామాన్యులను బలిచేస్తోందని తమ్మిమ్ ఏ ఇన్సాఫ్ జిల్లాకార్యదర్శి ఎండీ సలాం అన్నారు. ఆదివారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. వక్ఫ్ భూములు బినామీ పేర్లమీద పాసు పుస్తకాలు చేయించుకున్న వారిని ప్రభుత్వం శిక్షించాలని, బడాబాబుల చేతుల్లో వేలాది ఎకరాల భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్‌చేశారు.

గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలకు ప్రభుత్వం అండ

● టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బేగ్

ఖమ్మంటౌన్: తెలంగాణ గ్రామీణ ఆరోగ్యకార్యకర్తలకు (ఆశావర్కర్లు) టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని టీఆర్ఎస్ జిల్లాఅధ్యక్షుడు, రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్‌బీ బేగ్, ఆశాకార్యకర్తల రాష్ట్ర నాయకురాలు మాధవి పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం బైపాస్‌రోడ్డులోని ఒక ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ ఆశావర్కర్ల యూనియన్ (టీఆర్ఎస్‌కేవీ అనుబంధం) ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడిరాష్ట్రంలో గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సమస్యలు పరిష్కరించకపోతే తెలంగాణ సీఎం కేసీఆర్ వారికి ఇచ్చేపారితోషికాన్ని పెంచారన్నారు. ఈవిషయంలో ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారం నమ్మవద్దన్నారు. ఆశావర్కర్ల యూనియన్ జిల్లా కన్వీనర్ బి.కరుణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో టీఆర్ఎస్ నగర అధ్యక్షుడు కార్పొరేటర్ కమర్తపు మురళి, టీఆర్ఎస్ కేవీ అధ్యక్షుడు కాసాని నాగేశ్వరరావు, ఆశా యూనియన్ నేతలు ప్రమీలరాణి, రమణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఆర్ఎస్ జిల్లాఅధ్యక్షుడు బేగ్

ప్రజా కళలకు మధు మరణం తీరనిలోటు

సంస్మరణ సభలో తమ్మినేని

బైపాస్‌రోడ్: ప్రజా కళలకు మదుసూదన్‌రెడ్డి మరణం తీరనిలోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఖమ్మంలోని మంచికంటిభవన్‌లో ఆదివారం సాయంత్రం ప్రజానాట్యమండలి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్మరణసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందు ఒక కమ్యూనిస్టులగానేకాక నిజజీవితంలో ఆచరణ, ప్రజలతో కలిసి పోవడంవంటి మనస్తత్వం కలిగిన మనిషి అని ఆయన కొనియాడారు. కమ్యూనిస్ట ఉద్యమంలో ప్రజా కళాలలో అగ్రభాగంలో ఉండి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోసించారన్నారు. సాధారణంగా ఉద్యమకారులకు ఆవేవాలు ఉంటాయని మధు అందుకు భిన్నంగా ఉంటూ పోరాటాలకు సైతం నవ్వుతూ సమస్యల పరిష్కారానికి కృషిచేసేవాడని కొనియాడారు.

నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్ని ఆటంకాలు ఎదురైనా చివరి శ్వాసవరకు పార్టీలోనే ఉన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎంరాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు, నెలనెలా వెన్నెల అధ్యక్షులు జగన్‌కుమార్, కళాపరిషత్ అధ్యక్షుడు వీవీ అప్పారావు, రవి, నాగన్న, రమేష్, దేవేంద్ర, జోజి, సదానందం పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్నతమ్మినేని వీరభద్రం

ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షుడిగా బాలాజీ



కూసుమంచి: మండలంలో పనిచేస్తున్న వీడియో, ఫోటోగ్రాఫర్‌ల నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకున్నారు. మండల అధ్యక్షుడిగా గుగులోతు బాలాజీ, ఉపాధ్యక్షులుగా శ్రీకాంత్, ఎల్లాచారి, కార్యదర్శిగా అప్పారావు, సహాయకార్యదర్శిగా విజయ్, కోశాధికారిగా శ్రీను, ముఖ్య సలహాదారుగా హఫీజుద్దీన్‌ను, మరికొందరిని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు ఫోటోగ్రాఫర్‌ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపానే. కార్యక్రమంలో మండలంలోని సుమారు 50మంది ఫోటో, వీడియోగ్రాఫర్‌లు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీకి ఘనస్వాగతం





కూసుమంచి మండలం నాయకన్‌గూడెం వద్ద పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు

కూసుమంచి: జిల్లాలో అడవుల పరిస్థితి, పెరుగుతున్న కాలుష్యంపై అధ్యయనం చేసేందుకు జిల్లాకు చేరుకున్న స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ఆధ్వర్యంలోని పార్లమెంటరీ ఎంపీల బృందానికి సరిహద్దు నాయకన్‌గూడెం వద్ద ఘనస్వాగతం లభించింది. రేణుక చౌదరితో పాటు ఎంపీలు శుక్రాంసింగ్ యాదవ్, రంగ సాయి రామకృష్ణ, నాగేంద్రసింగ్, విక్రం హసండీ, నానా పటోల్, శివాజీ బాతిల్, సీపీ నారాయణ, ప్రసన్నాచార్య, మహ్మద్ బషీర్, పంకజ్ చౌదరి, వందనాచౌహాన్, డాటన్ మిత్ర, బాలసుబ్రమన్యన్ తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నేతలు, కార్యకర్తలు స్వాగతం పలికారు. మహిళా కార్యకర్తలు డాన్స్ చేయగా.. ఎంపీ రేణుక వారితో కలిసి కొద్దిసేపు డాన్స్ చేస్తూ అక్కడకు వచ్చిన ఎంపీలను, పార్టీ శ్రేణులను అలరించారు. స్వాగతం పలికిన వారిలో జిల్లా నాయకులు యడవల్లి కృష్ణ, మానుకొండ రాధాకిషోర్, దిరిశాల భద్రయ్య, పోటు లెనిన్, పైడిపల్లి కిషోర్, వీవీ అప్పారావు, వడ్డెబోయిన శంకర్‌రావు, నాగళ్ల దీపక్ చౌదరి, పగడాల మంజుల మండల నాయకులు వెంకటరత్నం, వినోద, ఇజ్రాయిల్, మట్టె గురవయ్య, తదితరులు ఉన్నారు.

అధ్యయన నివేదిక ప్రభుత్వానికి అందిస్తాం
స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఎంపీ రేణుకా చౌదరి

ఉమ్మడి జిల్లాల్లో పార్లమెంటరీ కమిటీ ఆధ్వర్యంలో పలు అంశాలపై అధ్యయనం చేసిన నివేదికను గోప్యంగా ఉంచనున్నట్లు స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఎంపీ రేణుకా చౌదరి పేర్కొన్నారు.

కూసుమంచిలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతు ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో ఉన్నటువంటి ఐటీసీ పేపరు మిల్లు, మణుగూరు భారజల కర్మాగారం పరిశ్రమలను పరిశీలిస్తామని తెలిపారు. తాను స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఉన్నందున ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల పర్యటన అంశాల నివేదికను ప్రభుత్వానికి అందిస్తామని తెలిపారు.

'టీడీపీని విమర్శించే అర్హత టీఆర్ఎస్‌కు లేదు'

తిరుమలాయపాలెం: టీడీపీని విమర్శించే అర్హత టీఆర్ఎస్ నేతలకు లేదని టీడీపీ మండల అధ్యక్షుడు కొండబాల కరుణాకర్ తెలిపారు. ఆదివారం తిరుమలాయపాలెంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తిచూపిన టీడీపీ పాలేరు ఇన్‌చార్జ్ స్వర్ణకుమారి పై టీఆర్ఎస్ నేతలు విమర్శించడం అర్థరహితమన్నారు. భక్తరామదాసు ప్రాజెక్టుద్వారా 60వేల ఎకరాల భూములకు సాగునీరుఅందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం మండలంలో ఆకేరు, పాలేరు నదులపై టీడీపీ హయాంలో చేపట్టిన ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేపట్టలేదన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో అవినీతి , అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. ఈసమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ఓర వెంకటేశ్వర్లు, నాయకులు ఇస్లావత్ ప్రసాద్, సైదులు, నామా ప్రసాద్, వీరన్న పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకులు

ఖమ్మంరూరల్: మండలంలోని పోతేపల్లి పంచాయతీ రాజీవ్‌గృహకల్పలో సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఐదో వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. తలసేమియా పిల్లలకోసం ఈరక్తదానశిబిరం ఏర్పాటుచేసినట్టు సర్పంచ్ వెంకన్న తెలిపారు. ఈశిబిరాన్ని రూరల్ ఎస్ఐ చిరంజీవి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్ ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా పిల్లలకోసం యువకులు రక్తదానాలు చేయడానికి ముందకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ రవి, రఘు, లింగయ్య, అవినాష్, నంద్యాల శ్రీనివాస్, వెంకన్న, నరేష్ పాల్గొన్నారు.

పేదవిద్యార్థికి ఆర్థికసాయం



విద్యార్థికి ఆర్థికసాయం అందిస్తున్న నాయకులు

ఖమ్మంరూరల్: రూరల్ మండలం పెద్దతండా పరిధిలోని జలగంనగర్‌కు చెందిన గుజ్జు సుష్మ నీట్ ఆలిండియా స్టేట్‌ర్యాంకు 175ను సాధించింది. తండ్రి వెంకన్న ఆటోడ్రైవర్‌గా పని చేస్తున్న సుష్మను చదివించాడు. నీట్ ర్యాంకు సాధించడంతో జడ్పీటీసీ ధరావత్ భారతి, మొదటి డివిజన్ కార్పొరేటర్ రామ్మూర్తినాయక్‌లు రూ.ఐదువేలు సుష్మకు ఆదివారం అదించారు. వారితోపాటు మూడు రామ్మూర్తినాయక్ కూడా రూ.ఐదువేలు అందించారు. ఈకార్యక్రమంలో అశోక్‌నాయక్, రమేష్, ప్రేమ్, మోహన్, పాల్గొన్నారు



ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాలో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు

'ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి'

ఖమ్మంరూరల్: మండలంలోని గోళ్లపాడులో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని, ఆభూములను స్వాధీనం చేసుకోవాలని ఎస్సీ, ఎస్టీ చైర్మన్ సుబ్బారావుకు గ్రామానికి చెందిన శివ అనే యువకుడు ఆదివారం హైదరాబాద్‌లో వినతిపత్రం అందించాడు. గ్రామంలో సుమారు 170 ఎకరాల ప్రభుత్వభూమిని కొందరు ఆక్రమించుకున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఎస్సీ, ఎస్టీలకు పట్టాలు అందించాలని సూచించారు.



ఎస్సీ, ఎస్టీ చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

వాడవాడలా అన్నదాన కార్యక్రమాలు

తిరుమలాయపాలెం: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలంలోని పలు ప్రాంతాలలో గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిచారు. మండలంలోని కొక్కిరేణి, తిరుమలాయపాలెంలో గాంధీసెంటర్, గ్రంథాలయ సెంటర్‌లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రంథాలయం సెంటర్‌లో బాబాయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంవద్ద ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇన్‌చార్జ్ టి.దయాకరరెడ్డి, లోటస్ కిమ్స్ హాస్పిటల్ ఎండీ చావా శివరామకృష్ణ పాౖరంభ ఇంచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు అన్నిదానాల్లో కంటే అన్నదానం గొప్పదన్నారు. ఈసందర్భంగా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన నిర్వాహకులను వారు అభినందించారు. ఈసందర్భంగా గణేష్ విగ్రహంవద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ అశోక్, సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ అనసూర్య, వెంకటేశ్వర్లు, బాబాయూత్‌సభ్యులు పోట్ల ప్రవీణ్, నేలపట్ల రామారావు, వీరన్న, రామ్మూర్తి, లింగయ్య, నర్సయ్య, మధు, శ్రీను, పుల్లయ్య, పిచ్చయ్య, మద్దినేని వీరబద్రం, మధు, మాజీ ఎంపీపీ ఆలుదాసు ఆంజనేయులు, ఉపేందర్, లక్ష్మయ్య, ఆలస్యం నాగేశ్వరరావు, వెంకటరావు రాజేష్ పాల్గొన్నారు.



గణేష్ విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు